بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

సంపుటి: 11 | సంచిక: 23

www.akhbarbadr.in

సంపాదకులు: హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్,
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్.

తేది: 04 జూన్ 2026 క్రీ, శ. 04 ఎహ్‌సాన్ 1405 హి, శ. 17- జుల్ హజ్ 1447 హి,ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلَّذِیۡنَ اٰمَنُوۡا وَتَطۡمَئِنُّ قُلُوۡبُہُمۡ بِذِکۡرِ اللّٰہِ ؕ اَلَا بِذِکۡرِ اللّٰہِ تَطۡمَئِنُّ الۡقُلُوۡبُ ○

﴿سُوۡرَۃُ الرَّعۡدِ:29﴾

అనువాదం: విశ్వసించిన వారు మరియు వారి హృదయములు అల్లాహ్ స్తోత్రముతో తృప్తిపడును. వినుడు! అల్లాహ్ స్తోత్రముతోనే హృదయములు తృప్తిపడును.

(అర్రాద్: 29)

## ఏ గృహములో దైవ స్మరణ జరుగునో అవి శోభితములుగా, దైవ స్మరణ లేనివి శోఖమయముగా నిలుచును.

హజ్రత్ అబూమూసా అష్రీ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి ఇలా తెలిపారు: అల్లాహ్‌ను స్మరించు కునేవారు, అల్లాహ్‌ను స్మరించుకోనివారు సజీవులు మరియు మృతులను పోలినట్లుగా ఉంటారు. అనగా అల్లాహ్‌ను స్మరించుకునే వారు సజీవులు, స్మరించుకోని వారు మృతులు అని అర్థం.(బుఖారి, కితాబుద్దవాత్, బాబ్ ఫజలు జికరుల్లాహ్ తాలా)

ముస్లింకు చెందిన మరొక కథనములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్‌ను స్మరించుకొను గృహాలు మరియు అల్లాహ్‌ను స్మరించుకోని గృహాలు సజీవ మరియు నిర్జీవములను పోలినట్లుగా ఉండును. (ముస్లిం కితాబుస్వలాత్, బాబ్ ఇస్తజాబు స్వలాత్ నాఫిలతు ఫీ బైతిహీ వ జవాజిహా ఫిల్ మస్‌జిది)

హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు: ఒకసారి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చారు. ఆపై 'ఓ ప్రజలారా! స్వర్గపు తోటల నుండి ఫలములను పొందుటకు ప్రయత్నించుము' అని అన్నారు. అందుకు మేము 'ఓ రసూలుల్లాహ్! స్వర్గపు తోటలనగా ఏమిటి?' అని అడిగాము. హుజూర్ (స) అల్లాహ్‌ను స్మరించు సమావేశాలు స్వర్గపు తోటలు అని తెలిపారు. మరల ఇలా అన్నారు. ఉదయం మరియు సాయంత్రం వేళ ప్రత్యేకించి అల్లాహ్‌ను స్మరించు కోవలెను. అల్లాహ్ సన్నిధిలో తనకు ఉన్నటు వంటి స్థానమును, గౌరవమును ఎవరైన తెలుసుకో దలచినచో వారు అల్లాహ్ తాలాను ఏ విధముగా ఊహించు కుంటు న్నారో చూసుకోవలెను. ఎందుకనగా మానవుని హృదయంలో అల్లాహ్‌కు ఉన్నటువంటి గౌరవంనకు అనుగుణముగా అల్లాహ్ తన మానవులకు గౌరవాన్ని కల్పిస్తాడు. (హదీఖతు స్వలేహీన్, హదీస్ 74-75)

## "దైవోచ్చరణ (స్మరణ) వలనే మనస్సుకు ప్రశాంతత చేకూరుతుంది.

(ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమాత్రం బాధ కల్గిన వెంటనే వారు నమాజ్ చేసేవారు. అందుకే 'అలా బిజిక్‌రిల్లాహి తత్‌మ ఇన్నుల్ ఖులూబ్ అనగా మనశ్శాంతి మరియు సంతృప్తి కొరకు నమాజ్‌ను మించిన మరొక మార్గం లేదు' అని తెలుపడమైనది.

(అల్ హకమ్, సంపుటి 7, దివి:31 మే 1903,పేజి 9)

అల్లాహ్‌ను స్మరించుకోవడం వలనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని ఖుర్ఆన్ ద్వార తెలుస్తుంది. అందుకే 'అలా బిజిక్‌రిల్లాహి తత్‌మ ఇన్నుల్ ఖులూబ్' అని పేర్కొనడం జరిగింది. అందుకే సాధ్యమైనంత వరకు అల్లాహ్‌ను స్మరించు కుంటూ ఉండవలెను. తద్వారనే మనశ్శాంతి లభిస్తుంది. ఆc ఇందుకోసం సహనం పాటిస్తూ, కృషి చేయవలెను. ఒకవేళ భయపడిన, ఆందోళనకు గురైన ఆ మనశ్శాంతి లభించదు. (అల్ హకమ్, సంపుటి 9, దివి 10 జులై 1905,పేజి 8)

'అలా బిజిక్‌రిల్లాహి తత్‌మఇన్నుల్ ఖులూబ్' అనగా అల్లాహ్ స్మరణతో మనశ్శాంతి లభిస్తుంది అనేది సాధారణ అర్థం. కాని దాని వాస్తవికత మరియు తత్వం ఏమిటనగా, మానవుడు పూర్తి స్వశ్చతతో, సంపూర్ణ విధేయతతో అల్లాహ్‌ను స్మరించుకున్నప్పుడు, ఎల్లప్పుడు తనను తాను అతని ముందు నిలబడినట్లుగా భావించు కున్నప్పుడు, అతని మనస్సులో ఒక వైభవంతమైన దైవభీతి ఏర్పడుతుంది. ఆ దైవభీతి అతన్ని అన్ని రకాల చెడుల నుండి, అయిష్టతల నుండి కాపాడుతుంది. ఫలితముగా మానవుడు నిష్టాపరత, పవిత్రతలో అభివృద్ధి సాధించును. చివరికి దేవదూతలు కూడ అతని వద్దకు వస్తారు. వారికి శుభవార్తలను అందిస్తారు. దైవవాణుల ద్వారాలను వారి కోసం తెరుస్తారు. ఆ సమయంలో వారు అల్లాహ్‌ను సందర్శించుకున్న అనుభూతిని పొందుతారు. అల్లాహ్ అసాధ్యమైన శక్తులను తిలకిస్తారు. ఫలితముగా వారి మనస్సుకు ఎలాంటి బాధ, ఇబ్బంది కలుగదు. వారి వ్యక్తిత్వం ఎల్లప్పుడు ఆనందమయంగా, ఉత్సాహంగా ఉంటుంది. (అల్ హకమ్, సంపుటి 9, సంఖ్య 32, దివి: 10 సెప్టెంబర్ 1905, పేజి 2)

## మీరు అల్లాహ్ సుగుణాలకు అద్దంగా మారుము!. అతని అభయంలోనే తమ జీవన రోజులను జీవించుము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా నిర్దేశించిన విధాన ప్రకారం మీరు అల్లాహ్ గృహమైన కాబా యాత్ర (హజ్) విధిని పూర్తి చేసిన తరువాత, మీ పూర్వీకులను ఎలా జ్ఞాపకం చేసుకుంటారో అల్లాహ్‌ను కూడా అలా జ్ఞాపకం చేసుకోండి. అరబ్బులలో ఒక సంప్రదాయం ఉండేది. హజ్ పూర్తయిన తర్వాత వారు మీనాలో మూడు రోజుల పాటు సమావేశాలు ఏర్పాటు చేసి తమ పూర్వీకుల కార్యాలను వివరించేవారు; తమ తమ గోత్రాల వీరత్వం, ఖ్యాతి, ఔదార్యాన్ని ప్రశంసిస్తూ కవితలు చదివేవారు. అల్లాహ్ తఆలా చెబుతున్నాడు: వారు తమ పూర్వీకుల ప్రశంసలో కవితలు చదివేవారు, కాని మేము మీకు ఆదేశించేది ఏమిటంటే, మీరు హజ్ విధులను పూర్తి చేసిన తరువాత, మీ పూర్వీకులను జ్ఞాపకం చేసుకున్నట్లే అల్లాహ్‌ను జ్ఞాపకం చేసుకోండి. అనగా, ఏ విధముగానైతే తల్లితో వేరుపడిన చిన్నపిల్లాడు "నేను అమ్మ దగ్గరకు వెళ్లాలి" అని పదే పదే ఏడుస్తూ పిలిచినట్లే, మీరు కూడా అల్లాహ్‌ను పదే పదే స్మరించాలి, తద్వారా ఆయన ప్రేమ మీ శరీరంలోని ప్రతి రోమనాళాలలోకి చొచ్చుకు పోతుంది. అల్లాహ్ తఆలా సమస్తాన్ని మించిన అతీతమైన సత్తా. ఆయన సౌందర్యం నేరుగా మనిషికి ప్రత్యక్షం కాదు; అది అనేక మార్గాల ద్వారా బహిర్గతం అవుతుంది. ఆయన సౌందర్యాన్ని మాటల ద్వారా వివరించి, మనం దానిపై ధ్యానం చేసి ఆలోచిస్తే, క్రమంగా ఆయన యొక్క ఆధ్యాత్మిక రూపం మన ముందుకు వస్తుంది. మీరు మాలిక్ (సర్వాధికారి) అనే నామాన్ని పలికి ఆయన అధిపత్యాన్ని మనసులోకి తెచ్చుకుంటే, ఖుద్దూస్ (పరిశుద్ధుడు) అనే నామాన్ని పలికి ఆయన పవిత్రతను, సత్తార్ (లోపాలను కప్పివేసేవాడు) అనే నామాన్ని పలికి ఆయన కరుణను గుర్తు చేసుకుంటే, (10వ పేజిలో చదువుము)

### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్య వంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

# ఇస్లాం పునరుద్ధరణ కొరకు దుఆలు మరియు దైవస్మరణలే అత్యుత్తమ ఆయుధాలు:

ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ప్రకారం,  ఇమామ్ మహ్దీ మరియు వాగ్దాత మసీహ్, పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క స్పష్టమైన ఆధారాలు, ప్రార్థనలు మరియు దైవస్మరణలతో  ఇస్లాంకు విజయాన్ని చేకూర్చుతారు. ఈ లక్ష్యం కోసమే హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితమంతా కృషి చేశారు. ప్రార్థనలు మరియు దైవస్మరణల యొక్క ప్రాముఖ్యత వంటి సాటిలేని ఆధ్యాత్మిక విజ్ఞానమును వదిలి వెళ్ళారు. వారి తరువాత సన్మార్గంలో నడిచిన ఖలీఫాలు (ఖలీఫతుల్ మసీహ్‌లు) కాలక్రమేణా ప్రార్థనలు మరియు దైవస్మరణకు సంబంధించి విశ్వవ్యాప్త కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జమాఅత్‌లు ఈ కార్యక్రమాలలో సమిష్టిగా పాల్గొన్నాయి. ఈ ప్రార్థనలు మరియు దైవస్మరణ ఫలితంగా గత నూట ఇరవై ఐదు సంవత్సరాలలో జమాఅత్ లెక్కలేనన్ని అనేక శుభాలను పొందింది. ఈ సందర్భంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు  గారు 1916లో ఒక సమగ్ర ఉపన్యాసం ఇచ్చారు. అందులో దైవస్మరణ మరియు ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా విశ్వాసుల లక్షణాలను ఇలా వివరించాడు: వారు ఆకాశం మరియు భూమి యొక్క మహత్తర సృష్టిని పరిశీలిస్తూ నిలబడి, కూర్చొని, తమ ప్రక్కలపై పడుకొని ఉన్నప్పటికీ అల్లాహ్‌ను స్మరిస్తూ ఉంటారు. (ఆల్ ఇమ్రాన్:192)

తరువాత అల్లాహ్ ఇలా చెబుతున్నాడు: వారు ఎప్పుడైనా పొరపాటున పాపం చేసినప్పుడు విస్తారంగా అల్లాహ్‌ను స్మరిస్తారు.

మరల ఇలా తెలిపాడు: వారు ఏదైనా అశ్లీలమైన పని చేసినా లేదా తమపై తాము అన్యాయం చేసుకున్నా వారు అల్లాహ్‌ను విస్తారంగా స్మరిస్తారు.

( ఆల్ ఇమ్రాన్:137)

అల్లాహ్ మరల ఇలా చెబుతున్నాడు: తన నీతిమంతులైన దాసులు తమపై కురిపించబడిన అల్లాహ్ అనుగ్రహాలను చూసి ఆయనను విస్తారంగా స్మరిస్తారు.

(బఖరా :232)

మరల అల్లాహ్ ఇలా చెబుతున్నాడు: నా సేవకులు నన్ను స్మరిస్తే, నేను కూడా వారిని స్మరిస్తాను. “మీరు నన్ను స్మరించండి; మీ కష్టకాలంలో మరియు పరీక్షల సమయంలో నేను మిమ్మల్ని ఆదుకుంటాను.” అల్లాహ్ తాలా తన నీతిమంతులైన దాసుల గురించి ఇలా చెబుతున్నాడు:

“ధార్మికత కలవారికి షైతాన్ నుండి ఏదైనా చెడు ఆలోచన వచ్చినప్పుడు వారు అల్లాహ్‌ను విస్తారంగా స్మరిస్తారు.”(ఆరాఫ్:202)

అల్లాహ్ స్మరణను నిర్లక్ష్యం చేసి అజాగ్రత్తగా ఉండేవారి గురించి ఆయన ఇలా చెబుతున్నాడు:

“అల్లాహ్ స్మరణ పట్ల నిర్లక్ష్యం వహించు హృదయాలు కోల్పోతుంటాయి, కఠినముగా మారుతుంటాయి. అలాంటివారికి నాశనం కలుగును.”(జుమర్ :23)

అల్లాహ్ తఆలా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ విధముగా దైవవాణి  చేశాడు.

“ఎవరైతే నా స్మరణ నుండి దూరమవుతారో, మేము అతనిని అవిధేయమైన మరియు మతరహితమైన సంతానంను ఇచ్చి పరీక్షలో పడవేస్తాము. వారి మొగ్గు కేవలం ప్రాపంచిక విషయాలపైనే ఉంటుంది మరియు వారు అల్లాహ్ ఆరాధన నుండి నిర్లక్ష్యంగా ఉంటారు.” (తజ్కిరా, పేజీ 382)

ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ స్మరణను స్వర్గ ఉద్యానవనాలతో పోల్చారు. అల్లాహ్‌ను స్మరించేవాడు మరియు స్మరించనివాడి ఉదాహరణ జీవించి ఉన్నవాడు మరియు చనిపోయినవాడి వంటిదని చెప్పారు. మరల ఇలా చెప్పారు: ఏ ఇంటిలో అల్లాహ్ స్మరణ జరుగుతుందో ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుంది. అల్లాహ్ స్మరణ లేని ఇళ్ళు పాడుబడి పోతాయి. అందుకే  మసీదులలో మాత్రమే కాకుండా ఇళ్లలో కూడా నమాజ్ చేయాలని ప్రవక్త (స) పదే పదే ఉపదేశించారు.

అల్‌హమ్‌దులిల్లాహ్ (సమస్త స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును). ఖలీఫాలు  ప్రారంభం నుండి అహ్మదీయులను సమయానుకూలంగా అల్లాహ్ స్మరణ వైపు దృష్టి మళ్లిస్తూ వచ్చారు. వారు జమాఅత్ ముందు సమగ్ర దైవస్మరణ కార్యక్రమాలను ఉంచారు. ఇందుకు అహ్మదీయత్ చరిత్ర సాక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమాల ద్వారా జమాఅత్ చెడును విడిచిపెట్టి, నీతిని మరియు శ్రేయస్సును పొందింది. ఈ ప్రార్థనల ద్వారానే వ్యతిరేకతల పర్వతాలు ఛిద్రమయ్యాయి మరియు జమాఅత్ ప్రపంచ వ్యాప్తముగా పురోగతిని సాధించింది.

అసలైన స్మరణ నమాజ్ (సలాత్). అల్లాహ్ తాలా ఇలా చెప్పాడు: అఖిమిస్సలాత లిజ్జిక్‌రి అనగా “నా స్మరణ కొరకు నమాజ్ స్థాపించు.”(తాహా:15) మరియు పవిత్ర ఖుర్‌ఆన్‌ను కూడా అల్లాహ్ తాలా “జిక్ర్” (స్మరణ) అని పిలిచాడు. ఈ క్రమంలోనే ఇలా తెలిపాడు. ఇన్నా నహ్‌ను నజ్జల్‌న జిక్‌ర వ ఇన్నా లహు లహాఫిజూన్ అనగా “నిస్సందేహంగా ఈ గ్రంథాన్ని మేమే అవతరింపజేశాము. మరియు మేమే దీనిని సంరక్షిస్తాము.” (హిజ్ర్:10) అయితే పవిత్ర ఖుర్‌ఆన్ అధ్యయనం ద్వారా అల్లాహ్ యొక్క నీతిమంత సేవకులు నిలబడినా, కూర్చున్నా, నిద్రపోయినా, మేల్కొన్నా, ప్రతి పనిలోనూ ఆయనను స్మరిస్తూ ఉంటారని స్పష్టమవుతుంది. మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అఫజలు జ్జికర్ లా ఇలాహా ఇల్లల్లాహు అనగా “అత్యుత్తమ స్మరణ, అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేదు.” అల్లాహ్ మహిమ మరియు స్తుతిని గురించి ప్రవక్త (స) ఇలా చెప్పారు: ఈ పదాలు నాలుకపై పలకడానికి చాలా తేలికగా ఉన్నప్పటికీ, అల్లాహ్ తూకంలో చాలా భారమైనవి మరియు అల్లాహ్‌కు అత్యంత ప్రియమైనవి. ఆ పదాలు ఇవి: “సుబ్‌హానల్లాహి వ బిహమ్దిహీ, సుబ్‌హానల్లాహిల్ అజీమ్” అలాగే దురూద్ షరీఫ్ గురించి కూడ ప్రవక్త (స) ఇలా చెప్పారు. ఇది దుఆలు (ప్రార్థనలు) మరియు అల్లాహ్ స్మరణ ఆమోదించబడడానికి ఒక సాధనమవుతుంది.

అందుకే హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అహ్మదీయులకు కొన్ని ప్రత్యేక దుఆలు పఠించమని ఉపదేశించారు. అవి జమాఅత్ సభ్యుల జ్ఞాపకార్థం ఇక్కడ పేర్కొనబడ్డాయి.

ఈ చర్చ చివరలో, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు రచించిన “జిక్ర్-ఎ-ఇలాహీ” పుస్తకం నుండి అల్లాహ్ స్మరణ యొక్క ప్రయోజనాల సారాంశం వారి రజిగారి శుబప్రదమైన మాటలలో తెల్పబడుతుంది. అల్లాహ్ తఆలా మన అహ్మదీయులకు ఈ పవిత్ర ఉద్యమాన్ని క్రమం తప్పకుండా ఆచరించే భాగ్యాన్ని  ప్రసాదించుగాకా!.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)ఇలా చెప్పారు:

“ఇప్పుడు నేను అల్లాహ్ స్మరణ వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలను చెబుతున్నాను. అందులో అత్యంత గొప్ప ప్రయోజనం అల్లాహ్ తఆలా సంతృప్తిని పొందడం. రెండవ ప్రయోజనం మనశ్శాంతి. మూడవది అల్లాహ్ తన సేవకుడిని తన స్నేహితుడిగా చేసుకోవడం. నాల్గవది అల్లాహ్‌ను స్మరించేవాడు చెడు పనుల నుండి దూరంగా ఉంటాడు. ఐదవది హృదయం బలపడటం. ఆరవది నిజాయితీతో అల్లాహ్‌ను స్మరించే వ్యక్తి ప్రతి లక్ష్యంలో విజయాన్ని సాధిస్తుంటాడు. ఏడవది తీర్పుదినాన అల్లాహ్ స్మరణ చేసేవాడు అల్లాహ్ నీడలో ఉంటాడు. ఎనిమిదవది దుఆలు (ప్రార్థనలు) ఆమోదించబడుతాయి. తొమ్మిదవది పాపాలు క్షమించబడుతాయి. పదవది బుద్ధి పదునెక్కి ఆధ్యాత్మిక జ్ఞానం మరియు లోతైన విషయాలు వెల్లడవుతుంటాయి. పదకొండవది నిష్టాపరత పెరగడం. పన్నెండవది అల్లాహ్ పట్ల ప్రేమ పెరగుతుంది.”

మరల ఇలా తెలిపారు: “ఇవి దైవస్మరణ యొక్క ప్రయోజనాలు, నేను సంక్షిప్తంగా వివరించాను. అల్లాహ్ తఆలా మీకూ నాకూ వీటి ద్వారా లాభం పొందే భాగ్యాన్ని ప్రసాదించుగాకా!” (ఆమీన్)

(అన్వారుల్ ఉలూమ్, భాగం 3, పేజీలు 534--538 సంక్షిప్తం)

**ప్రపంచ అహ్మదీయ్య జమాఅత్ సభ్యులకు ఒక ముఖ్య ప్రకటన:**

మన ప్రియతమ ఖలీఫా, అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన సూచన మేరకు తమను తాము ఆధ్యాత్మికపరమైన పటిష్టమైన కోటలో చేర్చుకొనుటకు ఈ రోజు మీరు ఈ క్రింది దుఆలను పఠించారా?.

(1) سُبْحَانَ اللّٰهِ وَبِحَمْدِهٖ سُبْحَانَ اللّٰهِ الْعَظِيْمِ اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّاٰلِ مُحَمَّدٍ

సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్ అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ్వ అలే ముహమ్మద్. (200 సార్లు పఠించవలెను)

(2) اَسْتَغْفِرُ اللّٰهَ رَبِّيْ مِنْ كُلِّ ذَنْۢبٍ وَّاَتُوْبُ اِلَيْهِ

అస్తఘ్‌ఫిరుల్లాహ రబ్బి మిన్‌కుల్లి జన్‌బిన్ వ్వఅతూబు ఇలైహి.

**100 సార్లు పఠించవలెను.**

(3) رَبِّ كُلُّ شَيْءٍ خَادِمُكَ رَبِّ فَاحْفَظْنِيْ وَانْصُرْنِيْ وَارْحَمْنِيْ

రబ్బికుల్లి షైయిన్ ఖాదిముక రబ్బి ఫాహ్‌ఫజ్‌నీ వన్‌సుర్‌నీ వర్‌హమ్‌నీ.

**100 సార్లు పఠించవలెను.**

(25 సం॥ పైబడిన వారు పైన పేర్కొనబడినట్లుగా పఠించవలెను. 15 నుండి 25 సం॥ల వారు 100సార్లు, 15సం॥ల కంటే తక్కువ వయస్సు గలవారు 33 సార్లు, చిన్న పిల్లల తరుపున వారి తల్లిదండ్రులు 3నుండి 4 సార్లు పఠిస్తూ, పిల్లలతో కూడ పఠింపజేయవలెను.)

# జుమా ప్రసంగము

**నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం కు అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమ, వారు ఆరాధించే విధానం, వారి ఆరాధన యొక్క ప్రమాణం, మరియు విశ్వాసులు అందుకు అనుగుణంగా నడుచు కోవడానికి వారు ఇచ్చిన మార్గదర్శకత్వం గురించి ప్రస్తావించాను. ఆ తరువాత, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుని, అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) జీవితంలోని సంఘటనలను ప్రస్తావించాను, వారు ప్రవక్త (స) గారి ఉత్తమమైన ఆదర్శాన్ని నిజంగా, అర్థవంతముగా అనుసరించారు.**

---

**సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ రంజాన్ మాసంలో మన ఆరాధనకు సదా న్యాయం చేసే శక్తిని మనకు ప్రసాదించుగాకా!, అలాగే అల్లాహ్ ప్రేమలో మనం వృద్ధి చెందేలా అనుగ్రహించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 20 ఫిబ్రవరి 2026 ( 20 తబ్లీఘ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, నిన్నటి నుండి రమజాన్ మాసం ప్రారంభమైంది. ఇది ఉపవాసాల మాసం. మనం అల్లాహ్‌తో సంబంధాన్ని ఏర్పరచు కోవడానికి మరియు మన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకోవడానికి సమిష్టి కృషి చేయాలనే ఉద్దేశ్యంతో అల్లాహ్ తాలా ఈ పవిత్రమైన రమదాన్ మాసాన్ని మనకోసం నిర్దేశించాడు. ప్రతి అహ్మదీ దీని నుండి అత్యధిక ప్రయోజనాన్ని పొందేలా అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. అయితే, రమజాన్ మాసం ముగిసిన తర్వాత కూడా మనం అల్లాహ్ పట్ల ప్రేమ మరియు అతని ఆరాధన యొక్క ప్రమాణాలను నిలకొల్పుతూనే, వాస్తవానికి వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేసినప్పుడే నిజమైన ప్రయోజనం లభిస్తుందని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. అప్పుడే మనం మన జీవిత పరమార్ధపు ఉద్దేశ్యాన్ని నెరవేర్చగలుగుతాము.

గత అనేక ప్రసంగాలలో, నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం కు అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమ, వారు ఆరాధించే విధానం, వారి ఆరాధన యొక్క ప్రమాణం, మరియు విశ్వాసులు అందుకు అనుగుణంగా నడుచు కోవడానికి వారు ఇచ్చిన మార్గదర్శకత్వం గురించి ప్రస్తావించాను. ఆ తరువాత, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య దాసుని, అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) జీవితంలోని సంఘటనలను ప్రస్తావించాను, వారు ప్రవక్త (స) గారి ఉత్తమమైన ఆదర్శాన్ని నిజంగా, అర్థవంతముగా అనుసరించారు. ఈ అంశం ఇప్పటికి కొనసాగుతూనే ఉంది, మరియు ఈ రోజు రమజాన్ మాసపు పురస్కరించుకోని కూడ చర్చిద్దాం.

ఈ విషయంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలోని కొన్ని సంఘటనలను నేను ప్రస్తావిస్తాను. ఇవి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో వారికున్న సంబంధాన్ని మరియు ప్రార్థనల పట్ల వారికున్న మొగ్గును స్పష్టం చేస్తాయి.

యజమాని మరియు సేవకుని ఆరాధనలు మరియు దైవప్రేమకు సంబంధించిన ఈ వృత్తాంతాలను అల్లాహ్ మన ముందుకు తీసుకరావడం, మనం రమజాన్ మాసంలో ప్రవేశించడం కూడా అల్లాహ్ యొక్క ప్రత్యేక అనుగ్రహం.

ఈ విధానంలో మనం అంచనా వేసుకోవడానికి, తమ స్థితిని మెరుగు పరచుకోవడానికి అవకాశం లభిస్తుంది, లభించవచ్చును. అందువల్ల, నేను ప్రస్తావించే లేదా గతంలో ప్రస్తావించిన సంఘటనలు ఏవైనా సరే, మనలో ప్రతి ఒక్కరూ మన సొంత స్థితిని అంచనా వేసుకోవడానికి మరియు మన ఆధ్యాత్మిక స్థితిని మెరుగు పరచు కోవడానికి వాటిని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా, ఈ మార్గదర్శకత్వాన్ని అనుసరించడానికి మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి దాసుడి ఆరాధన విధానాలను అనగా, అల్లాహ్‌తో తమ సంబంధాన్ని కొనసాగించిన విధానాన్ని అవలంబించడానికి మనం నిరంతరం కృషి చేయాలి. అంతేగాని మనం కేవలం ఈ సంఘటనలను విని ఆనందించకూడదు. నిజానికి అవి మనకు మార్గదర్శకంగా ఉపయోగపడాలి.

హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత సంఘటనలలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి నమోదు చేసిన ఒక కథనాన్ని నేను వినిపిస్తాను. వారు రజి మౌల్వి ముహమ్మద్ 'అబ్దుల్లా సాహిబ్ బోతల్వి చెప్పిన ఒక వృత్తాంతాన్ని పొందుపరిచారు, అందులో వారు ఇలా తెలిపారు: "సుమారు 1907లో, దివంగత ఖాజీ జియా-ఉద్-దీన్ సాహిబ్ గారి కుమార్తె, నాకు తల్లి వైపు బంధువు అయిన అమాతుర్రెహ్మాన్ సాహిబా, ఒకసారి నాకు చిత్తుగా భావించే ఒక చిన్న కాగితపు ముక్కను ఇచ్చారు. కాని దానిపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజి గారి చేతివ్రాతలు ఉన్నందున, నేను దానిని ఒక పవిత్రమైన జ్ఞాపికగా సంతోషంగా స్వీకరించాను." మరల ఇలా తెలిపారు: "ఒకానొక సమయంలో, నేను ఆ కాగితాన్ని పోగొట్టుకున్నాను. ఏదో పుస్తకంలో ఉండిపోయింది. మొత్తానికి అది అమాతుర్రెహ్మాన్ సాహిబా స్వయంగా నాకు వివరించిన ఒక సంఘటనకు సంబంధించినది. చిత్తు కాగితంలా కనిపించిన ఆ కాగితం ముక్కపై వ్రాసిన అనధికారిక వచనం, అల్లాహ్‌తో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి సంబంధం, వారి ధర్మబద్ధత, పవిత్రత మరియు ఆరాధన పట్ల వారికున్న ప్రగాఢమైన ఆసక్తులపై వెలుగునిచ్చింది. అందువల్ల, దానిని ప్రస్తావించడం అవసరమని నేను భావించాను. "అమాతుర్రెహ్మాన్ సాహిబా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇంట్లో నివసిస్తున్న రోజులలోచూసిన సంఘటన ఇది. ఒకానొక సందర్భంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు మరియు హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ (రజి) గార్లు కళ్ళు మూసుకుని కాగితంపై వ్రాయడం సాధ్యమేనా అని చూడటానికి ఒక ప్రయోగం చేయాలనుకున్నారు. ఇది ఒక గృహ వాతావరణంలో, ఇంట్లో, భార్యాభర్తల మధ్య ఒక సాధారణ ప్రయోగంగా జరిగింది. ఈ క్రమంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక కాగితం ముక్కను పట్టుకుని దానిపై ఈ పదాలను వ్రాశారు. అవి నాకు అక్షరం అక్షరం గుర్తుంది. నిజానికి ఆ కాగితం ముక్క ఎక్కడో పోయింది. కాని ఒకవేళ ఆ కాగితపు ముక్క మరల దొరికినా కూడ, దానిపై అవే పదాలు వ్రాసి ఉన్నాయని పూర్తి విశ్వాసంతో నేను చెప్పగలను అని అన్నారు. హుజూర్ (అ) కన్నులు మూసుకొని వ్రాసిన పదాలేమిటనగా, మానవుడు ఎల్లప్పుడూ అల్లాహ్‌కు భయపడాలి. మరియు రోజుకు ఐదుసార్లు ఆయన ముందు దుఆలు విన్నవించుకోవాలి.

కావున ఈ ప్రమాణాన్ని అనుసరించమని వారు (అ) తన అనుచరులను నిరంతరం కోరారు. తన అనుచరులు, నిజానికి ప్రతి విశ్వాసి దైవభీతిని కలిగి ఉండాలని మరియు ఎల్లప్పుడూ ఆరాధన వైపు మొగ్గు చూపాలని వారు(అ) నిరంతరం ఆందోళన చెందేవారు. అదే విధముగా, సాధారణ గృహ విషయాలకు సంబంధించిన ఆ ఉత్తరంపై హజ్రత్ అమ్మా జాన్ (రజి) ఏమి వ్రాశారో కూడా నేను ప్రస్తావిస్తాను. హజ్రత్ అమ్మాజాన్ రజి సాధారణ పదాలు వ్రాశారు: "మహమూద్ నా ప్రియమైన కుమారుడు; అతనిని ఎవరూ ఏమీ అనకూడదు." ఆ తర్వాత ఆమె పిల్లలకు సంబంధించి మరో వాక్యం వ్రాశారు: "ముబారక్ అహ్మద్ బిస్కెట్లు అడుగుతున్నాడు." ఇవి వారిద్దరి యొక్క సంబంధిత రాతలు.ఆమె సాధారణ గృహ విషయాలను వ్రాశారని ఆయన వివరించారు. ఆ తర్వాత ఆయన వ్రాస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి రాత కొంత విరిగినట్లుగా కనిపించినప్పటికీ, అది గుర్తించదగినదిగానే ఉందని పేర్కొన్నారు. అది కళ్ళు మూసుకుని వ్రాయబడినప్పటికీ మరియు పేజీ అంతటా గీసినట్లుగా కనిపించినప్పటికీ; అది ఇప్పటికీ చక్కగా ఏర్పడి, చదవడానికి వీలుగా ఉంది. కళ్ళు మూసుకుని వ్రాసినప్పటికీ, అది వారి ఇతర రాతల మాదిరిగానే సరళ రేఖలలో కనిపించింది. అయితే, హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ అమ్మాజాన్ రజి వ్రాసిన అక్షరాలు పంక్తులు కొంచెం పైన, కింద ఉన్నాయి మరియు వాటి అమరిక సరిగ్గా లేదు. ఈ సంఘటనలో తనకు ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించే ఒక ముఖ్యమైన విషయం ఉందని ఆయన ఇంకా పేర్కొన్నారు.హుజూర్ (అ) గారు ఇంట్లో మామూలుగా కూర్చున్నప్పుడు కూడా, ఎటువంటి ముందస్తు సన్నాహం లేకుండా అకస్మాత్తుగా ఏదైనా వ్రాయమని అడిగితే, ఆయనకు ఉపదేశాలు, సూచనలు తప్ప మరేమీ గుర్తుకు వచ్చేవి కావు. కాని, హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజి మాత్రం ముఖ కవళికలు ఆమె పరిసరాలకు అనుగుణంగా సహజంగా మనసులో మెదిలే విషయాలను ప్రతిబింబించే విధముగా వ్రాసేవారు. దైవ నియమితులైన వ్యక్తులకు, ఇతరులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఇది వాస్తవాన్ని వివరిస్తుందని ఆయన ఇంకా వ్రాశారు. ప్రజలను సర్వశక్తిమంతుడైన దేవునికి ఎలా దగ్గర చేయాలి, వారిలో ఆరాధన పట్ల ప్రేమను ఎలా పెంపొందించాలి అనే ఆందోళనతో హుజూర్ (అ) హృదయం నిండి ఉండేది.

(సిరతుల్ మహదీ, సంపుటి 2, భాగం 4, కథనం 1204, పుటలు 148–149)

ఈ విధంగా, ఇది ఒక గృహ వాతావరణంలోని సాధారణ సంఘటన అయినప్పటికీ, ఇందులో చాలా లోతైన పాఠం ఇమిడి ఉంది.

అదేవిధంగా, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి మరొక సంఘటనను వివరించారు: మియాఀ అబ్దుల్లా సన్నూరీ సాహిబ్ రజిఇలా తెలిపారు. 1884లో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొంతకాలం ఏకాంతవాసం కోసం ఖాదియాన్‌ను విడిచి వెళ్ళాలని, అలాగే భారతదేశంలో పర్యటించాలని నిశ్చయించుకున్నారు. దానికి అనుగుణంగా, వారు గురుదాస్‌పూర్ జిల్లాలోని సూజాన్‌పూర్‌లో ఏకాంతవాసంలో ఉండాలని సంకల్పించారు. ఈ విషయమై, వారు నాకు చేతితో వ్రాసిన ఒక పోస్టుకార్డును పంపారు. ఈ సంఘటనను వివరిస్తున్న మియాఀ అబ్దుల్లా సాహిబ్ రజి ఇలా పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో హుజూర్ (అ)తో పాటు నేను కూడ భారతదేశంలో పర్యటించడానికి అనుమతి కోరినాను. అందుకు హుజూర్ (అ) అనుమతి ఇచ్చారు. అయితే, తరువాత హుజూర్ (అ)కు సుజన్‌పూర్ యాత్రకు సంబంధించి ఒక దైవ సందేశం అందింది: “నీ సంకల్పం హోషియార్‌పూర్‌లో నెరవేరుతుంది.” దాని ప్రకారం, హుజూర్ (అ) సూజాన్‌పూర్ యాత్ర చేయాలనే సంకల్పాన్ని విరమించుకుని, దానికి బదులుగా హోషియార్‌పూర్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. 1886 జనవరిలో హుజూర్ (అ) హోషియార్‌పూర్‌కు బయలుదేరడానికి సిద్ధమవుతున్నప్పుడు, నన్ను ఖాదియాన్‌కు పిలుస్తూ నాకు లేఖ రాశారు. వారు (అ) హోషియార్‌పూర్ అధిపతి అయిన షేక్ మెహర్ అలీకి ఇలా లేఖ రాశారు: “నేను రెండు నెలల పాటు హోషియార్‌పూర్‌కు రావాలనుకుంటున్నాను. దయచేసి నగర శివార్లలో, వీలైతే పై అంతస్తు గది ఉన్న రెండు అంతస్తుల ఇంటిని ఏర్పాటు చేయండి.” ఈ పని కోసం షేక్ మెహర్ అలీ, “తవీలా” అని పిలువబడే తన సొంత ఇంటిని ఖాళీ చేశారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు బియాస్ నది వెంబడి ప్రయాణిస్తూ, ఒక చిన్న ఎద్దులు లాగే రెండు చక్రాల బండిలో బయలుదేరారు. మియాఀ అబ్దుల్లా సాహిబ్ ఇలా తెలిపారు. “షేక్ హమీద్ అలీ, ఫతే ఖాన్ సాహిబ్ మరియు నేను హుజూర్ (అ)తో పాటు వెళ్ళాము. ఫతే ఖాన్ హోషియార్‌పూర్ జిల్లాలోని టాండా సమీపంలో ఉన్న రసూల్‌పూర్‌కు చెందినవాడు. అతను హుజూర్ (అ) గారికి గొప్ప శిష్యుడు, కానీ దురదృష్టవశాత్తు, తరువాత మౌల్వి ముహమ్మద్ హుస్సేన్ బటల్వి ప్రభావంలోకి వచ్చి మతభ్రష్టుడయ్యాడు. హుజూర్ గారు నది వద్దకు చేరుకున్నప్పుడు, వారు(అ) పడవ ద్వార నదిని దాటారు.” పడవ ముందుకు సాగుతుండగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నన్ను ఉద్దేశించి ఇలా అన్నారు: “మియాఀ అబ్దుల్లా, ఒక పుణ్యపురుషుని సాంగత్యం ఈ నదీ ప్రయాణం వంటిది: దీనిని దాటగలమనే ఆశ ఉంటుంది, కానీ మునిగిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుంది.” అంటే, ఒక విద్వాంసుడైన పెద్దమనిషిని ఒక పుణ్యపురుషుని, దైవమిత్రుని సాంగత్యం చేసే వ్యక్తి, ఆ పడవ వారిని అవతలి ఒడ్డుకు చేర్చినట్లుగా సురక్షితంగా గట్టెక్కవచ్చు; లేదా వారు మునిగిపోవచ్చు. ఆ తర్వాత మియాఀ అబ్దుల్లాహ్ సాహెబ్ రజి ఇలా అన్నాడు, “ఆ సమయంలో, నేను దీనిని పైపైన మాత్రమే విన్నాను, కానీ తరువాత ఫతే ఖాన్ మతభ్రష్టుడైనప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఈ మాటలు నాకు గుర్తుకు వచ్చాయి.” అయినప్పటికీ, అతను ఇలా కొనసాగిస్తాడు, “మేము మార్గమధ్యంలో ఫతే ఖాన్ గ్రామంలో ఆగి, మరుసటి రోజు హోషియార్‌పూర్‌కు చేరుకున్నాము. అక్కడికి చేరుకున్న వెంటనే, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తవిలా నివాసం యొక్క పై అంతస్తులో నివాసం ఏర్పరచుకున్నారు. మా మధ్య ఎలాంటి వివాదాలు రాకుండా నివారించడానికి, వారు (అ) మా ముగ్గురికీ వేర్వేరు పనులను అప్పగించారు. నాకు వంట చేసే పని అప్పగించబడింది. ఫతే ఖాన్‌కు మార్కెట్ నుండి సరుకులు కొనుగోలు చేసే బాధ్యత అప్పగించబడింది. షేక్ హమీద్ అలీకి ఇంటి పై అంతస్తుకు సంబంధించిన విషయాలు మరియు అతిథులను చూసుకునే బాధ్యత అప్పగించబడింది. “దీని తరువాత, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక వ్రాత పూర్వక ప్రకటన జారీ చేశారు, దాని ప్రకారం 40 రోజుల పాటు ఎవరూ తనను కలవడానికి రాకూడదు, అలాగే ఎవరూ తనను దేనికీ ఆహ్వానించకూడదు. ఈ 40 రోజుల తరువాత, వారు (అ) అదనంగా మరో 20 రోజులు అక్కడే ఉంటారు.” ఆ 20 రోజులలో, సందర్శకులు రావచ్చు, ఆహ్వానాలు పంపవచ్చు మరియు ప్రజలు సమావేశమై ప్రశ్నలు అడగవచ్చు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు మాకు ఈ విధంగా కూడా ఆదేశించారు: లోపలి తలుపు గొలుసు ఎల్లప్పుడూ వేసి ఉంచాలి (అంటే తలుపు తాళం వేసి ఉండాలి). ఇంట్లో ఎవరూ వారిని పిలవకూడదు. ఒకవేళ వారు ఎవరినైనా పిలిస్తే, వారు కేవలం అవసరమైనంత మేరకే స్పందించాలి. ఎవరూ పై అంతస్తుకు రాకూడదు. (వారు (అ) ఉంటున్న పై అంతస్తుకు ఎవరూ వెళ్లకూడదు.)” అయినప్పటికీ, ఆయన ఇలా తెలిపాడు. “హుజూర్ (అ) తన భోజనాన్ని పై అంతస్తుకు పంపించాలని ఆదేశించారు, కానీ వారు (అ) భోజనం పూర్తి చేసే వరకు ఎవరూ వేచి ఉండకూడదు. ఖాళీ పాత్రలను తరువాత సేకరించాలి. వారు (అ) ఇంకా ఇలా చెప్పారు, వారు (అ) ఏకాంతవాసం పాటిస్తున్నందున, వారు (అ) పై అంతస్తులో ప్రార్థనలు చేసుకుంటారు, మేము మాత్రం క్రింది అంతస్తులో ప్రార్థనలు చేసుకోవాలి. శుక్రవారం ప్రార్థన విషయానికి వస్తే, అది విధి కాబట్టి, ఏకాంతంగా ప్రార్థన చేసుకోవడానికి వీలుగా నగరం బయట ఒక పాడుబడిన మసీదును కనుగొనాలని వారు (అ) చెప్పారు. దానికి అనుగుణంగా, నగరం వెలుపల ఒక తోటలో చిన్న, పాడుబడిన మసీదు ఒకటి ఉండేది. శుక్రవారాలలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు అక్కడికి వెళ్లి, స్వయంగా ప్రసంగం చేసేవారు, మాకు నమాజ్ చదివించేవారు.”

మియాఀ అబ్దుల్లా సాహిబ్ ఇలా తెలిపారు: “నేను స్వయంగా ప్రసంగం చేసేవారు. కోసం ఆహారాన్ని పై అంతస్తుకు తీసుకువెళ్లి ఇచ్చేవాడిని, ఒక్క మాట కూడా మాట్లాడేవాడిని కాదు. కానీ కొన్నిసార్లు, హుజూర్ (అ) నాతో ఏదో అనేవారు, నేను దానికి స్పందించేవాడిని. ఒకసారి, హుజూర్ (అ) నాతో ఇలా అన్నారు, ‘మియాఀ అబ్దుల్లా! ఈ రోజులలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అపారమైన అనుగ్రహం మరియు ఆశీర్వాదాల ద్వారాలు నాపై తెరుచుకున్నాయి, మరియు కొన్నిసార్లు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రాత్రి పొద్దుపోయే వరకు నాతో మాట్లాడుతూనే ఉన్నాడు. ఈ వృత్తాంతాల్లో అన్నింటినీ నేను కలం పట్టి రాయాలంటే, అవి చాలా పుటలను నింపేస్తాయి.’” మియాఀ అబ్దుల్లా సాహిబ్ ఇంకా ఇలా తెలిపాడు: “ఈ 40 రోజుల కాలంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వాగ్దానం చేయబడిన కుమారుని ముస్లే–ఎ–మౌవూద్ గురించిన దైవవాణిని అందుకున్నారు మరియు ఆ 40 రోజుల కాలం తర్వాత, హోషియార్‌పూర్ నుండే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ ప్రవచనాన్ని ప్రకటించారు.”

ఇది 1886 ఫిబ్రవరి 20వ తేదీ నాటి ప్రకటనలో ప్రచురించబడింది, దీనిని జమాత్‌లో ముస్లెహ్–ఎ–మౌవూద్ రజి భవిష్యవాణిగా పిలుస్తారు. యాదృచ్ఛికంగా, ఈ రోజు కూడా ఫిబ్రవరి 20వ తేదీనే. ఇది ముస్లెహ్–ఎ–మౌవూద్ రజి గురించిన భవిష్యవాణి యొక్క గొప్ప నెరవేర్పును సూచిస్తుంది. భవిష్యవాణి ప్రకారం జన్మించిన ఆ ముస్లెహ్–ఎ–మౌవూద్ రజి ఖిలాఫత్ 52 సంవత్సరాల పాటు సుస్థిరంగా నిలిచింది, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనకు గొప్ప విజయాలను ప్రసాదించాడు. ముస్లెహ్–ఎ–మౌవూద్ రజీ సంబంధించిన భవిష్యవాణిలో ప్రస్తావించబడిన అన్ని భవిష్యవాణులు దైవిక ప్రకటనలు మరియు విశేష లక్షణాలు అన్నీ హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ రజి గారి రూపంలో నెరవేరాయి. నేను దీనిని యాదృచ్ఛికం అని చెప్పడానికి కారణం ఏమిటంటే, ఈ వృత్తాంతం ఈ రోజే నా ముందుకు వచ్చింది, మరియు ఇది అంతకు ముందు గానీ లేదా ఆ తర్వాత గానీ ఎప్పుడైనా వచ్చి ఉండవచ్చు. ఏదేమైనా, ఇది ఈరోజే నా ముందుకు రావడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆంతర్యం. మరియు నేను దానిని వివరించాను. ఫిబ్రవరి 20వ తేదీని “ముస్లేహ్–ఎ–మౌవూద్ దినోత్సవం”గా జరుపుకుంటారు మరియు ఈ సంఘటన యొక్క సందర్భం గురించి కూడా ప్రస్తావించబడింది, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైఽహిస్సలాం హోషియార్‌పూర్‌కు ఎలా ప్రయాణించారు, వారు (అ) 40 రోజుల పాటు ఏకాంతంలో ఆరాధన ఎలా చేశారు? మరియు దాని ఫలితంగా వారి (అ)కి అందిన శుభవార్తల పరంగా ఇది వివరించబడింది. వివిధ జమాత్‌లలో జల్సాలు కూడా నిర్వహించబడుతున్నాయి; వీటి ద్వారా కూడా ఆ చరిత్ర గురించి తెలుసుకోవచ్చు. అలాగే, ఎంటిఏలో ప్రసారమయ్యే కార్యక్రమాల ద్వారా కూడా దీని గురించి తెలుసుకునే అవకాశం ఉంది. సభ్యులు ఆ కార్యక్రమాలను కూడా తప్పక వీక్షించాలి.

ఏది ఏమైనప్పటికీ, 40 రోజులు గడిచిన తరువాత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ముందుగా చేసిన ప్రకటన ప్రకారం మరో 20 రోజులు అక్కడే ఉండిపోయారు. ఆ రోజులలో, చాలా మంది ప్రజలు ఆహ్వానాలు పంపారు, పలువురు మతపరమైన చర్చల కోసం వచ్చారు, మరియు హుజూర్ (అ) గారి పాత పరిచయస్తులు కూడా హుజూర్ ను చూడటానికి వచ్చారు. ఆ రోజులలోనే మురళీ ధర్‌తో హుజూర్ (అ)కు చర్చ జరిగింది, ఇది హుజూర్ గ్రంథమైన ‘సుర్మా–ఎ–చష్మ్–ఎ–ఆర్య’లో నమోదు చేయబడింది.

రెండు నెలల కాలం పూర్తయిన తరువాత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అదే మార్గంలో ఖాదియాన్‌కు బయలుదేరారు. హోషియార్‌పూర్ నుండి సుమారు ఐదు మైళ్ల దూరంలో, ఒకానొక సాధువు యొక్క సమాధి ఉంది. ఈ ప్రయాణం నుండి ప్రస్తావించబడిన మరో సంఘటన ఉంది. వారు ఒక చిన్న తోట ఉన్న ప్రదేశానికి చేరుకున్నప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు కొద్దిసేపు రథం నుండి దిగి, “ఇది చక్కని నీడ ఉన్న ప్రదేశం. మనం ఇక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుందాం” అని అన్నారు. ఆ తరువాత, వారు (అ) ఒక సాధువుదిగా చెప్పబడే ఒక సమాధి వైపు ముందుకు సాగారు. మియాష అబ్దుల్లా సాహిబ్ చెప్పిన దాని ప్రకారం, తాను హుజూర్ (అ) వెనుకే వెళ్ళగా, షేక్ హమీద్ అలీ మరియు ఫతే ఖాన్ రథం దగ్గరే ఉండిపోయారు. సమాధి వద్దకు చేరుకున్నాక, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తలుపు తెరిచి లోపలికి ప్రవేశించి, సమాధి శిరస్సు వద్ద నిలబడి, చేతులు పైకెత్తి కొంతసేపు దుఆ చేశారు. ఆ తర్వాత హుజూర్ (అ) తిరిగి వచ్చి నాతో ఇలా అన్నారు, “నేను దుఆ కోసం చేతులు పైకెత్తినప్పుడు, ఈ సమాధి ఎవరిదో ఆ పుణ్యపురుషుడు సమాధిలోంచి బయటకు వచ్చి నా ముందు మోకాళ్లపై కూర్చున్నారు. మీరు నాతో లేకపోయి ఉంటే, నేను ఆయనతో మాట్లాడి ఉండే వాడిని. ఆయన కళ్ళు విశాలంగా, ఛాయ నల్లగా ఉన్నాయి.”

ఆ తర్వాత హుజూర్ (అ) "ఇక్కడ ఎవరైనా కాపలాదారు ఉన్నారేమో చూసి, ఈ పుణ్యపురుషుని గురించి విచారించండి" అని అన్నారు. కాపలాదారుని ప్రశ్నించగా, అతను ఇలా జవాబిచ్చాడు, "ఆయన మరణించి దాదాపు 100 సంవత్సరాలు గడిచిపోయాయి, నేను స్వయంగా ఆయనను చూడలేదు. కానీ మా పూర్వీకుల నుండి, ఆయన ఈ ప్రాంతానికి చెందిన గొప్ప పుణ్యపురుషుడని మరియు ఇక్కడ ఆయనకు చాలా పలుకుబడి ఉందని విన్నాను." హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) "అతని రూపం ఎలా ఉండేది?" అని అడిగారు. దానికి ఆ వ్యక్తి, "అతను నల్లని ఛాయ, విశాలమైన కళ్ళు కలిగి ఉండేవాడని నేను విన్నాను," అని జవాబిచ్చాడు.

ఆ తర్వాత, హుజూర్ (అ) అక్కడి నుండి బయలుదేరి ఖాదియాన్‌కు చేరుకున్నారు. కాపాల దారుడు ఇచ్చిన వివరణ, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు చెప్పిన దానితో సరిగ్గా సరిపోయింది, ఆ పుణ్యాత్ముడు వచ్చి తన ముందు కూర్చున్నారని. కొంతమంది ప్రజలు ఏమంటారంటే, సజ్జనులు, అల్లాహ్ స్నేహితులు, మరియు ప్రవక్తలు కూడా కొన్నిసార్లు మరణించిన వారితో సంభాషించవచ్చు లేదా వారిని దర్శించవచ్చు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన ఎంపిక చేసిన సేవకులతో వ్యవహరించే విశిష్టమైన పద్ధతులు ఇవి. ఏది ఏమైనప్పటికీ, ప్రయాణం ముగిసింది, మరియు వారు ఖాదియాన్‌కు తిరిగి వచ్చారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి గారు ఇలా పేర్కొన్నారు. ఆ ఏకాంతవాస కాలం గురించి నేను మియాఁ అబ్దుల్లాను అడిగాను. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు ఏమి చేసేవారని, ఎలా ఆరాధించేవారని ప్రశ్నించాను. దానికి మియాఁ అబ్దుల్లా గారు, తనకు తెలియదని బదులిచ్చారు, ఎందుకంటే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు పై అంతస్తులో ఉండేవారు మరియు అనుమతి లేకుండా అక్కడికి వెళ్ళడానికి వారికి అవకాశం లేదు. ఆహారాన్ని పైకి తీసుకువెళ్ళేటప్పుడు, వారు ముందుగా అనుమతి కోరేవారు. మియాఁ అబ్దుల్లా ఒక రోజు, హుజూర్ (అ)కు భోజనం అందించడానికి వెళ్ళినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా అన్నారు. నాపై దైవవాణి అవతరించింది: " బూరిక మన్ ఫీహా వమన్ హౌలహా " అనగా మీతో ఉన్నవారు మరియు మీ చుట్టూ ఉన్నవారు ధన్యులు." హుజూర్(అ) ఈ దైవవాణిని వివరిస్తూ ఇలా తెలిపారు. మన్ ఫీహా అనగా నేను. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. మరియు మన్ హౌలహా అనగా నాతో పాటు ఉన్నటు వంటి మీరు. మియాఁ అబ్దుల్లా సాహిబ్ ఇలా తెలిపారు. తాను ఎక్కువ సమయం ఇంట్లోనే ఉండేవాడినని, శుక్రవారం ప్రార్థనల కోసం మాత్రమే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)తో బయటకు వెళ్లేవాడినని చెప్పారు. షేక్ హమీద్ అలీ కూడా సాధారణంగా ఇంట్లోనే ఉండేవారు, కానీ ఫతే ఖాన్ తరచుగా రోజంతా బయటే గడిపేవారు మరియు ఈ దివ్యవాణి అవతరించిన సమయంలో కూడా బహుశా అతను బయటే ఉండి ఉండవచ్చు. ఇది హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ (రజియల్లాహు అన్హు) గారి అభిప్రాయం.

మియాఁ అబ్దుల్లా సాహిబ్ రజి మరల ఇలా తెలిపారు. ఆ రోజుల్లో ఫతే ఖాన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పట్ల ఎంత భక్తిశ్రద్ధలతో ఉండేవారంటే, ఆయన మాతో మాట్లాడినప్పుడు "నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను ఒక ప్రవక్తగా భావిస్తున్నాను" అని అనేవారని చెప్పారు. ఈ మాట వినగానే నాకు ఆందోళన కలిగేది, ఎందుకంటే, పూర్వ కాలంలోని సాధారణ నమ్మకం ప్రకారం, ఇప్పుడు ఏ ప్రవక్తా రాలేరు. అయినప్పటికీ ఫతే ఖాన్ ఎంత దృఢంగా విశ్వసించారంటే, హుజూర్ (అ) బైఅత్ తీసుకోక ముందే మరియు ఎలాంటి అధికారిక ప్రకటన చేయక ముందే హుజూర్ (అ)ను ఒక ప్రవక్తగా పేర్కొన్నారు. ఇది మూడు లేదా నాలుగు సంవత్సరాల క్రితం జరిగింది. అయితే, అతను తరువాత తన విశ్వాసంలో సంశయించి, మతభ్రష్టుడయ్యాడు. అందువల్లనే, ప్రతీ వ్యక్తి ఎల్లప్పుడూ మంచి ముగింపు కోసం ప్రార్థించాలి మరియు తన విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి ప్రయత్నించాలి. దాని కోసం ప్రార్థించాలి, మరియు ముఖ్యంగా రమజాన్ ప్రార్థనలలో, అల్లాహ్ మనకు శుభప్రదమైన ముగింపును ప్రసాదించి, మన విశ్వాసాన్ని స్థిరంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ దుఆ చేయాలి.

మియాఁ అబ్దుల్లా సాహిబ్ రజి ఇలా కూడా వివరించారు: ఒకసారి నేను ఆహారం అందించడానికి వెళ్ళినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా అన్నారు, "అల్లాహ్ నాతో మాట్లాడిన విధానమును మరియు సంబోధించిన పద్దతిలో నుండి ఒక చిన్న భాగాన్ని నేను బయటపెట్టినా కూడా, ఈ అనుచరులందరూ ముఖం తిప్పుకోవడాన్ని మీరు చూస్తుంటారు. " మరియు ఆచరణలో, నిజంగా అదే జరిగింది, ఎందుకంటే హుజూర్ (అ) తరువాత తన వాదనను వినిపించినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ రీతిలో మాట్లాడగలడని ఊహించలేక, కొంతమంది హుజూర్ (అ)కు వ్యతిరేకంగా మారి తమ వ్యతిరేకతను తీవ్రతరం చేశారు.

(సిరాతుల్–మహ్దీ, సంపుటి 1, భాగం 1, కథనం 88, పేజీలు 62–65)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నమాజ్ చేసే విధానానికి సంబంధించి మరో సంఘటన కూడా ఉంది. కొంతమంది ప్రజలు నమాజ్‌కు సంబంధించిన ధర్మశాస్త్ర పరమైన వివరాలను, ఉదాహరణకు చేతులు ఎలా కట్టుకోవాలి మరియు వివిధ కదలికలను ఎలా చేయాలి వంటి వాటిని చర్చించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నమాజ్ చేసే విధానం గురించి, మియాఁ అలీ ముహమ్మద్ సాహిబ్ ఇలా వివరించారు: ఒకసారి హుజూర్ (అ) ఫర్జ్ నమాజుకు ముందు సున్నత్ నమాజ్ చేయడం నేను చూశాను. వారు (అ) తన చేతులను నాభికి పైగా మడిచి ఉంచారు, మరియు వారి కుడి చేతి మధ్య వేలు మోచేతి వరకు లేదా దానికి కొద్దిగా తక్కువగా ఉండేది. వారు (అ) సజ్దా చేసినప్పుడు, తన నుదుటిని మరియు ముక్కును నేలపై ఉన్న తన చేతుల మధ్య ఉంచేవారు, మరియు వారి వేళ్లు నిటారుగా కాబా వైపు చూపిస్తూ ఉండేవి. వారు (అ) సజ్దా నుండి లేచినప్పుడు, వదులుగా కట్టిన వారి తలపాగా కొద్దిగా వెనక్కి జారిపోయేది, మరియు వారు దానిని తన వేలితో సరిచేసుకునేవారు. వారు (అ) ఈ సున్నత్ నమాజులను మస్జిద్ అక్సాలో, తన గౌరవనీయమైన తండ్రి సమాధికి దక్షిణంగా నిలబడి చేసేవారు. ఆ తర్వాత ఫర్జ్ నమాజ్ ప్రారంభమైంది. దానిని హజ్రత్ మౌల్వి నూరొద్దీన్ సాహిబ్ రజి చదివించేవారు అని నమోదు చేయబడింది.

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 2, పేజీ 13)

హజ్రత్ ముహమ్మద్ జమీల్ సాహిబ్ కూడా ఇలా తెలిపారు. ప్లేగు వ్యాధి ప్రారంభ రోజులలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ కుటుంబంతో ఒక బహిరంగ తోటలోకి వెళ్లారు. మేము రాత్రిపూట కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాపలా కాసేవారం తెగులు వ్యాప్తి చెందుతున్న సమయంలో, నివసించడానికి బహిరంగ ప్రదేశం మరింత అనుకూలంగా ఉంటుంది, అందువల్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తాత్కాలికంగా అక్కడికి వెళ్లారు. రాత్రివేళ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుడారం పక్కగా వెళ్ళినప్పుడల్లా, హుజూర్ (అ) నమాజులో నిమగ్నమై ఉండేవారు. వారు (అ) అసలు ఎప్పుడు నిద్రపోయేవారో ఆశ్చర్యంగా ఉండేది.

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 2, పుట 358)

అదేవిధంగా, హజ్రత్ చౌదరి భాయ్ అబ్దుర్ రెహమాన్ సాహిబ్ గారు ఇలా వివరించారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అత్యంత వినయంతో తహజ్జుద్ నమాజ్ చేసేవారు. చిన్న మసీదుకు ఎదురుగా ఉన్న చిన్న గదిలో హుజూర్(అ) స్వరం వినిపించేది. పదాలను పునరావృతం చేయడం హుజూర్ (అ)కు అలవాటు. ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమ్ అనగా మమ్మల్ని సరైన మార్గంలో నడిపించుము. (అస్‌హాబే అహ్మద్, వాల్యూం. 2, పేజి. 336)

ఈ విధంగా, మనం కూడా ఈ దుఆను పునరావృతం చేయాలి, తద్వారా అల్లాహ్ ఎల్లప్పుడూ మార్గదర్శకత్వంపై మనల్ని స్థిరంగా ఉంచగలడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి తహజ్జుద్ నమాజ్ స్థితిని వివరిస్తూ, హజ్రత్ మాస్టర్ నజీర్ హుస్సేన్ సాహిబ్ ఇలా వ్రాశారు, "ఒకసారి, జేలంకు ప్రయాణిస్తున్నప్పుడు, మేము లాహోర్‌లోని ముబారక్ మంజిల్‌లో ఉన్న మా తాతగారైన దివంగత హజ్రత్ మియాఁ చరాగ్ దీన్ సాహిబ్ గారి ఇంట్లో బస చేశాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆ రాత్రి అక్కడే గడిపారు, మరియు వారు (అ0 నిద్రించడానికి ఒక గదిని సిద్ధం చేశారు." ఆయన ఇలా తెలిపారు. "నేను కూడా అదే గది బయట, తలుపు దగ్గర వరండాలో పడుకున్నాను. రాత్రి సుమారు మూడు గంటల సమయంలో నాకు మెలకువ వచ్చింది. గదిలోకి చూడగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నమాజ్ చేస్తూ కనిపించారు. నేను వజూ చేసుకుని, హుజూర్ (అ) వెనుక కొంత దూరంలో నమాజ్ చేయడం ప్రారంభించాను.హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎంతసేపు నమాజ్ చేశారో, నేను కూడా అంతేసేపు నిలబడి, రుకూ, సజ్దా చేయడానికి నా శాయశక్తులా ప్రయత్నించాను, కానీ నేను అలా చేయలేకపోయాను. కేవలం రెండు రకాతుల నమాజ్ చేసిన తర్వాత నేను తీవ్రంగా అలసిపోయాను. నేను చేరిన రకాత్‌లోనే హుజూర్ (అ) ఇంకా ఉన్నారు. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తాను ప్రారంభించిన అదే రెండు రకాతుల ఖియామ్ భంగిమలోనే ఉన్నారు. కాని నేను మాత్రం అలసిపోయి, హుజూర్ (అ) గారితో ప్రారంభించిన నమాజ్‌ను విడిచిపెట్టి నా నమాజ్‌ను నేను ప్రారంభించానని హజ్రత్ మాస్టర్ నజీర్ హుస్సేన్ గారు తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆరాధనలో తన గురువును అనుసరించడానికి, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆరాధనకు చెందవలసిన హక్కులను నెరవేర్చడానికి కృషి చేయడానికి ఇది ఒక ఉదాహరణ.

హజ్రత్ మాస్టర్ నజీర్ హుస్సేన్ గారు ఇంకా ఇలా వివరించారు, "పగటి పూట మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమక్షంలో కూర్చుని ఉన్నప్పుడు, వారు జమాత్‌ను తహజ్జుద్ నమాజ్ చేయమని ప్రోత్సహిస్తుండగా, నేను ఇలా విన్నవించాను: 'ఒకవేళ ఎవరైనా తహజ్జుద్ నమాజ్ చేయలేకపోతే, కనీసం వారు ఏమి చేయడానికి ప్రయత్నించాలి?" (ప్రజలు తరచుగా ఇలా అడుగుతారు: 'తహజ్జుద్ నమాజ్ చేయలేకపోతే ఏమి చేయాలి?') దీనికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా సమాధానమిచ్చారు, 'అలాంటి సందర్భంలో, వారు ఇస్తిగ్ఫార్ క్షమాపణ కోరే దుఆను అధికంగా పఠించాలి మరియు అల్లాహ్ యొక్క స్తుతి, ప్రశంసలలో నిమగ్నమై ఉండాలి. దీని ద్వారా, చివరికి వారికి తహజ్జుద్ నమాజ్ చేసే సామర్థ్యం లభిస్తుంది.'"

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నిర్దేశించిన ఈ దుఆలు తహజ్జుద్‌కు ప్రత్యామ్నాయంగా నిర్ధేశించినవి కావు, కానీ అంతిమంగా ఒక వ్యక్తి

తహజ్జుద్ నమాజ్ చేయడానికి వీలు కల్పించడానికే ఉద్దేశించినవి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా కూడా వ్రాశారు, "నేను తహజ్జుద్ పాటించడంలో నిర్లక్ష్యం వహించినప్పుడు (ఈ వాక్యం ఆయనది లేదా కథకుడిది కావచ్చు), నేను ఈ ఉపదేశాన్ని పాటిస్తాను, మరియు నాకు తహజ్జుద్ నమాజ్ చేసే సామర్థ్యం లభిస్తుంది." (అస్‌హాబే అహ్మద్, సంపుటి 3, పుట 178)

అందువల్ల, దీనిని మనం కూడా మన సోమరితనపు సమయాలలో అనుసరించవలసిన ఒక సూచన.

మనం ప్రస్తుతం రమజాన్ మాసంలో ఉన్నాము, కాబట్టి ప్రజలు సాధారణంగా తహజ్జుద్ నమాజ్ చేయగలుగుతున్నారు. ఒకవేళ చేయలేకపోతే, అలా చేయడానికి ప్రయత్నించాలి. వాస్తవానికి, మసీదులో తరావీహ్ నమాజ్ చేస్తారు, మరియు అది బలహీనులకు, అనారోగ్యంతో ఉన్నవారికి లేదా ఉదయాన్నే సరైన సమయానికి నిద్రలేవలేని వారికి లేదా ఎక్కువ సమయం కేటాయించలేని వారికి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. అయినప్పటికీ, ఇది తహజ్జుద్‌కు పూర్తి ప్రత్యామ్నాయం కాదు, ఎందుకంటే దాని స్థానాన్ని ఇది పూర్తిగా భర్తీ చేయలేదు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆచరణ మరియు వారి నిజమైన సేవకుని మార్గం ఏమిటంటే, రాత్రిపూట నిద్రలేచి తహజ్జుద్ నమాజ్ చేయడం. అందువల్ల, తరావీహ్ నమాజ్ చేసినప్పటికీ, రాత్రిపూట రెండు లేదా నాలుగు రకాతుల తహజ్జుద్ నమాజ్ చేయడానికి ప్రయత్నించాలి. కానీ తహజ్జుద్‌ను తప్పకుండా ఆచరించాలి.

అదేవిధంగా, హజ్రత్ ఖైరుద్దీన్ సాహిబ్ ఇలా వివరిస్తారు, "ఒకసారి, వసంత ఋతువులో, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఉదయం సుమారు ఎనిమిది గంటలకు ఖాదియాన్ నుండి బయలుదేరి, జుహైనీ మరియు ఖాదిరాబాద్ మధ్య ఉన్న సడక్ అని కూడా పిలువబడే రహదారి వెంట నడిచారు. వారు ఖాదియాన్ సరిహద్దుకు చేరుకున్నప్పుడు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రెండు రకాతుల ఐచ్ఛిక నమాజ్ చేసి, ఆ తర్వాత మా గ్రామం సమీపం గుండా వెళ్ళి ఖాదియాన్‌కు తిరిగి వచ్చారు." (అస్‌హాబే అహ్మద్, సంపుటి 3, పుట 90)

ఈ విధంగా, నడుస్తున్నప్పుడు కూడా వారు నమాజ్‌పై దృష్టి కేంద్రీకరించారు. వారు (అ) ఖాదియాన్ మరియు దాని శివార్లలో ఐచ్ఛిక ప్రార్థనలు చేసినందున, ఇప్పుడు ఖాదియాన్‌లో నివసించే వారి బాధ్యత కూడా ఇదే: వారు దాని పవిత్రతను కాపాడాలి మరియు ఆ నివాస ప్రాంతం యొక్క హక్కును నెరవేరుస్తూ, తమ ఆరాధన ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలి.

హజ్రత్ మాలిక్ నియాజ్ ముహమ్మద్ సాహిబ్ ఇలా పేర్కొన్నారు: "1904లో, నేను ఖాదియాన్‌కు వెళ్ళినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం 'కరం దీన్ కేసు'కు సంబంధించి గురుదాస్‌పూర్‌కు ప్రయాణిస్తూ ఉండేవారు. నేను కూడా అక్కడికి వెళ్ళినప్పుడు, వారు (అ) ఒక చెరువు దగ్గర ఉన్న ఇంట్లో బస చేశారు; జమాత్ సభ్యులు కూడా అక్కడే ఉంటున్నారు. వంటశాల కూడా అదే ఆవరణలో నడుస్తోంది. "కోర్టులో, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కోసం ఒక చాప పరచడాన్ని నేను గమనించాను; దానిపై వారు కూర్చునేవారు, అక్కడ హాజరైన ఇతర సభ్యులు కూడా దానిపైనే కూర్చునేవారు. (అది అందరూ కూర్చోగలిగేంత పెద్ద చాప.) నేను ప్రత్యేకంగా గమనించిన, ఇప్పటికీ నాకు గుర్తుండిపోయిన ఒక విషయం ఏమిటంటే, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఎల్లప్పుడూ 'వజూ' (శుచి) స్థితిలో ఉండేవారు. వారు ఎప్పుడు మలమూత్ర విసర్జన కోసం వెళ్ళినా, ఆ తర్వాత తప్పక వజూ చేసుకునేవారు. దీనిని బట్టి, వారు నిరంతరం వజూ స్థితిలోనే గడిపేవారని నేను దృఢంగా విశ్వసించాను.

"వారు (అ) మృదువుగా, నిరంతరం ఈ విధంగా పఠించేవారు: సుబ్‌హానల్లాహి వబి హమ్‌దిహీ, సుబ్‌హానల్లాహిల్ అజీమ్. అనగా అల్లాహ్ పవిత్రుడు మరియు సర్వ స్తుతులకు అర్హుడు, అల్లాహ్ పవిత్రుడు, మహోన్నతుడురి.

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 2, పుట 27)

హజ్రత్ చౌదరి భాయ్ అబ్దుర్ రహీమ్ సాహిబ్ ఇలా వివరించారు: "ప్రారంభ రోజుల్లో, ప్రార్థనల కోసం అందరికంటే ముందే మసీదుకు చేరుకోవడం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి సాధారణ ఆచారంగా ఉండేది. దాంతో, ఒకసారి నేను అందరికంటే ముందే అక్కడికి చేరుకోవడానికి ప్రయత్నించాను; కానీ నేను అక్కడికి చేరుకునే సరికే,వారు (అ) అప్పటికే మసీదులో ఉన్నారు."

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 2, పుట 336)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తన యవ్వనంలో కొంత భాగాన్ని, దాదాపు ఏడు సంవత్సరాలు, సియాల్‌కోట్‌లో గడిపారు. అక్కడ కూడా, వారు (అ) గడిపిన పగలూ రాత్రుళ్లు అన్నింటికంటే ముఖ్యంగా అల్లాహ్ పట్ల ప్రేమతో నిండి ఉన్నాయి. ఆ కాలం గురించి మాట్లాడిన ప్రతి ఒక్కరూ వారు ఏకాంతవాసం, ప్రాపంచిక సాంగత్యం నుండి వైదొలగడం, మరియు ప్రార్థనలోనూ, పవిత్ర ఖురాన్ పఠనంలోనూ గాఢంగా లీనమవ్వడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఈ విషయంలో, నేను సియాల్‌కోట్‌కు చెందిన పలువురు ప్రసిద్ధ, గౌరవనీయ పెద్దల సాక్ష్యాలను సమర్పిస్తాను. హకీమ్ బదర్ హుస్సేన్ సాహిబ్ ఇలా వ్రాశారు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తాను దేవునిచే నియమించబడ్డానని ప్రకటించుకున్న తర్వాత, అతను అహ్మదీయత్ వ్యతిరేకులలో అగ్రశ్రేణులలో చేరి, ఆయన జీవితంలోని కొన్ని సంఘటనలపై ఒక నవల రూపంలో తీవ్ర అభ్యంతరాలు కూడా లేవనెత్తినప్పటికీ, ఇది ఆయన సాక్ష్యమే. ఈ వ్యతిరేకత మధ్యలో కూడా, సియాల్‌కోట్‌లో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గడిపిన స్వచ్ఛమైన జ్ఞాపకాన్ని ఆయన మరచిపోలేక పోయారు. అందుకే, ఆయన ఇలా వ్రాశారు, "వారికి గౌరవప్రదమైన రూపం, విశ్వసనీయమైన ముఖం, గొప్ప వ్యక్తిత్వం, అపారమైన సహనం మరియు ఉన్నతమైన ఆలోచనలు ఉండేవి, మరియు ఉన్నత సంకల్పంలో వారికి సాటి ఎవరూ లేరని నేను భావిస్తున్నాను. వారు (ఈ కథనంలో పేర్కొన్న గదిలోకి) ప్రవేశించిన వెంటనే, వజూ (శుద్ధి) చేసుకోవడానికి నీటిని అడిగారు; అది పూర్తి చేసిన తర్వాత, వారు మగ్రిబ్ నమాజ్ చేశారు. నిర్దేశించిన పఠనాలు మరియు నమాజుల తర్వాత, వారు అల్లాహ్ స్మరణలో నిమగ్నమయ్యారు."

(హయాత్-ఎ-అహ్మద్, సంపుటి 1, పుట 158)

అప్పుడు ప్రసిద్ధ ముస్లిం నాయకుడు మౌల్వి జఫర్ అలీ ఖాన్ సాహిబ్ గారి గౌరవనీయ తండ్రి, అనగా 'జమీందార్' పత్రిక సంపాదకుడైన దివంగత మున్షీ సిరాజుద్దీన్ సాహిబ్ గారు ఇలా పేర్కొన్నారు, "సుమారు 1960 లేదా 1961లో, మిర్జా గులాం అహ్మద్ సాహిబ్ సియాల్‌కోట్ జిల్లాలో గుమస్తాగా పనిచేశారు. ఆ సమయంలో వారి వయస్సు సుమారు 22 లేదా 23 సంవత్సరాలు ఉంటుంది, మరియు మా వ్యక్తిగత పరిశీలన నుండి మేము సాక్ష్యమివ్వగలము, యవ్వనంలో కూడా వారు అత్యంత ధర్మనిష్ఠ మరియు భక్తిగల పెద్దాయన. తన అధికారిక విధులు పూర్తి చేసిన తర్వాత, వారు తన సమయాన్నంతా ధార్మిక విషయాల అధ్యయనానికి కేటాయించేవారు మరియు ప్రజలతో పెద్దగా కలిసేవారు కాదు."

(హయాత్-ఎ-అహ్మద్, సంపుటి 1, పుట 74)

ఒకసారి హజ్రత్ షేక్ యాకూబ్ అలీ ఇర్ఫానీ సాహిబ్ సియాల్‌కోట్‌లో సయ్యద్ మీర్ హసన్ సాహిబ్‌ను కలిశారు. ఈయన గురించి నేను గత ఉపన్యాసంలో కూడా ప్రస్తావించాను. ఆయన కళ్ళలో నీళ్ళు నిండి, తీవ్రమైన భావోద్వేగంతో ఇలా అన్నారు: "అయ్యో, మేము వారిని గౌరవించలేదు. వారి ఆధ్యాత్మిక గుణగణాలను నేను వర్ణించలేను. వారి జీవితం ఒక సాధారణ మనిషి జీవితం కాదు; నిజానికిఇ వారు ఈ ప్రపంచంలో అరుదుగా కనిపించే దైవ సేవకులలో ఒకరు."

(తారీఖ్-ఎ-అహ్మదీయత్, సంపుటి 1, పుట 95)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి తేజస్సును ఒక సామాన్య గ్రామస్థుడు కూడా ఎలా గుర్తించాడో తెలియజేసే ఒక సంఘటన కూడా ఉంది. అల్లాహ్ చేత ప్రేమించబడిన మరియు ఎన్నుకోబడిన వారి ముఖాలు దైవిక కాంతితో ప్రకాశిస్తాయి. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వ్రాశారు.

"హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు ఒకసారి ఆమెతో ఇలా చెప్పారని నా గౌరవనీయమైన తల్లి గారు వివరించారు: ఒకానొక సందర్భంలో, వారు ఒక న్యాయపరమైన కేసు నిమిత్తం దల్హౌసీ అనే కొండ ప్రాంతానికి ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో వర్షం మొదలైంది. వారు మరియు వారి సహచరుడు బండి నుండి దిగి, దారికి సమీపంలో కొండపైన నివసిస్తున్న ఒక వ్యక్తి ఇంటి వైపు వెళ్లారు. వారి సహచరుడు ముందుకు వెళ్ళి, లోపలికి రావడానికి యజమానిని అనుమతి అడిగాడు, కానీ అతను నిరాకరించాడు. (అది ఒక చిన్న గది అయి ఉంటుంది, ఎందుకంటే పేదల ఇళ్లు తరచుగా ఇలాగే ఉంటాయి.) "వారి మధ్య వాగ్వాదం చెలరేగింది, మరియు యజమానికి కోపం వచ్చి తిట్లు తిట్టడం ప్రారంభించాడు. వారు లోపలికి రావాలని పట్టుబట్టినప్పుడు, ఆయన అందుకు నిరాకరించగా, వారి మధ్య వాగ్వాదం తీవ్రమైంది. ఆ సందర్భంలో హజ్రత్ మసీహ్

**131 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 131 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్ కొరకు 25, 26,27 డిశంబర్ 2026 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ పవిత్ర సభలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సభతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక మహాసభ అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్ఫలితాలు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ అందరికి ఉత్తమ ప్రతి ఫలములు అందించు గాక!

**( నజారత్ ఇస్లాహ్ ఇర్షాద్ దక్షిణ భారత దేశపు ఖాదియాన్ )**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

మౌవూద్ అలైహిస్సలాం ఇలా వివరించారు: 'ఆ వాగ్వాదాన్ని విని నేను ముందుకు వెళ్లాను. యజమాని కళ్లు నా కళ్లతో కలిసిన మరుక్షణమే, నేను నోరు తెరిచి మాట్లాడక ముందే ఆయన తల వంచి ఇలా అన్నారు: "నిజం ఏమిటంటే, నాకు ఒక చిన్న కుమార్తె ఉంది. అందుకే నేను అపరిచితులను నా ఇంట్లోకి అనుమతించను. కానీ మీరు మాత్రం నిస్సందేహంగా లోపలికి రావచ్చు." హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా చెప్పేవారు: 'ఆయన నాకు పూర్తిగా అపరిచితుడు; ఆయనకు నా గురించి తెలియదు, అలాగే నాకు ఆయన గురించి తెలియదు."

(సీరత్-ఉల్-మహదీ, సంపుటి 1, కథనం 8, పుట 6)

అయినప్పటికీ, వాస్తవానికి అది ఒక దైవీయ కాంతి. ఔన్నత్యానికి మరియు భక్తికి నిదర్శనం. అదే ఆయనకుహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముఖంపై గోచరించింది. అందుకే ఆయన, "సరే, మీరు లోపలికి రావచ్చు," అని అన్నారు. వారు (అ) ఎల్లప్పుడూ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను స్మరించుకునేవారు. ఏ నిబద్ధత గానీ, పని గానీ వారిని అల్లాహ్ స్మరణ నుండి దూరం చేయలేదు. అందువల్ల, కోర్టు కేసుల సమయంలో కూడా ఇదే పరిస్థితి; అటువంటి సున్నితమైన సమయాల్లో, ఒక కేసు విచారణ మధ్యలో నమాజ్ చేయడం కష్టమైన విషయంగా ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటనను నేను ఇంతకుముందు వివరించాను. అయినప్పటికీ, వారికి దైవ ప్రేమపై ఎంతటి ప్రగాఢ విశ్వాసం ఉండేదంటే మరియు దైవస్మరణలో ఎంతగా లీనమైపోయే వారంటే, వారు కేసు కోర్టు ముందు విచారణకు వస్తున్నప్పటికీ, మరియు వారిని ఎప్పుడైనా పిలిపించే అవకాశం ఉన్నప్పటికీ, కోర్టు అధికారి ఎప్పుడైనా వారిని పిలవగలిగినప్పటికీ, నమాజ్ సమయం రాగానే, వారు కోర్టు పిలుపును వదిలిపెట్టి, తన గైర్హాజరు వల్ల కలిగే నష్టం గురించి ఏమాత్రం చింతించకుండా, దైవ న్యాయస్థానం పిలుపునకు స్పందించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు హాజరయ్యేవారు. (సిరాతుల్ మహదీ, సంపుటి 1, కథనం 17, పేజీ 14)

ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవలసిన ప్రాథమిక విషయం ఇది: నమాజ్ సమయం వచ్చినప్పుడు, అన్ని పరిస్థితులలోనూ దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే ఒక నిజమైన విశ్వాసికి చిహ్నమైన ఉదాహరణ మరియు ఆదర్శం. వారు (అ) దీనిని తన గురువు (ప్రవక్త (స))నుండి నేర్చుకుని, దాని ప్రకారం నడుచుకుని, మనకు ఆదర్శంగా నిలిచారు.

హజ్రత్ షేక్ యాకూబ్ అలీ ఇర్ఫానీ సాహిబ్ హుజూర్ (అ) గారి ఈ పరిస్థితిని అత్యంత సుందరంగా వర్ణించారు. ఆయన ఇలా వ్రాశారు, "కోర్టు కేసుల పరంపర చాలా సుదీర్ఘంగా సాగింది మరియు కొన్ని విషయాలలో, వారు వాటిని సుప్రీంకోర్టు వరకు కూడా తీసుకువెళ్లవలసి వచ్చింది." ఆయన ఇంకా ఇలా వ్రాశారు: "హజ్రత్ మిర్జా సాహిబ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి జీవితంలోని ఈ భాగాన్ని పాఠకులకు పరిచయం చేస్తూ, నేను వారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్న విషయం అల్లాహ్‌తో వారికున్న సంబంధం. వారి సాంగత్యంలో ఉండి, వారి మాటలు వినే అవకాశం పొందినవారు, లేదా వారి ప్రచురితమైన ప్రసంగాలను చదివినవారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ వాక్యానికి ప్రతిరూపం అని తెలుసుకుంటారు:

"దీని అర్థం 'ఇతర పనులలో నిమగ్నమై ఉన్నప్పటికీ, వారి హృదయం అల్లాహ్‌ప్రేమలో నిమగ్నమై ఉంటుంది', అనగా, వారు దైవ స్మరణలో నిమగ్నమై ఉంటారు మరియు ఇదే వారు ఎల్లప్పుడూ బోధించిన మార్గదర్శనం."

కోర్టు కేసులలో, వాది అయినా లేదా ప్రతివాది అయినా, ఇద్దరూ ఆందోళన మరియు అశాంతితో ఉంటారని సాధారణంగా గమనించవచ్చు. కానీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక కేసు విషయమై హాజరైనప్పుడు, వారి స్వభావంలో ఎలాంటి కలవరం లేదా ఆందోళన జాడ ఉండేది కాదు. సంపూర్ణ స్థిరత్వంతో మరియు గౌరవంతో, వారి హృదయం అల్లాహ్ వైపే మళ్లి ఉండేది. కేవలం తన తండ్రి ఆజ్ఞలను పాటించడానికి మరియు వారి పట్ల తాను చేయవలసిన విధిని నిర్వర్తించడానికి వారు ఈ కేసులను చేపట్టవలసి వచ్చినప్పటికీ, ఈ కాలమంతటిలో, వారు ఒక్కసారి కూడా నమాజ్‌ను మానలేదు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హక్కులకు సంబంధించిన బాధ్యతలను కూడా నిర్లక్ష్యం చేయలేదు. కోర్టులో కూడా, నమాజ్ సమయంలో, తనకు వేరే పనేమీ లేనట్లుగా వారు నమాజ్‌లో నిమగ్నమయ్యేవారు." కొన్నిసార్లు కోర్టు వారు వారి కోసం పిలిచినటువంటి ఉదాసీనంగా ఉన్న సంఘటనలను కూడా వారు నమోదు చేశారు. ఆయన ఇంకా ఇలా వ్రాశారు: "ఈ కేసులకు సంబంధించిన ప్రయాణాలలో కూడా, వారి దృష్టి సకల లోకాల సృష్టికర్త మరియు ప్రభువైన ఆ అల్లాహ్‌పైనే నిలిచి ఉండేది." ఉదయిస్తున్న సూర్యునిలో, రాత్రి ఆకాశంలో ప్రకాశించే చంద్రుని మరియు నక్షత్రాలలో, పారే సెలయేళ్లలో మరియు జలపాతాలలో, ఎత్తైన పర్వతాలలో, ప్రవహించే సెలయేళ్లలో, గాలికి ఊగే పొలాలలో, పక్షుల కిలకిలా రాగాలలో మరియు ఉరుము మెరుపుల శబ్దాలలో – – ప్రతిచోటా వారు ఒకే శక్తి యొక్క ప్రతిబింబాన్ని గ్రహించారు. మరియు ఆ సకల కాంతికి మూలమైన అల్లాహ్ యొక్క ప్రత్యక్షతను దర్శించారు. అంటే, ప్రతిదానిలో వారు (అ) అల్లాహ్ యొక్క శక్తిని గ్రహించారు. వారు ఎటు చూసినా, ఆ సత్య ప్రియుని యొక్క ప్రత్యక్షతనే చూశారు. చంద్రుడిని చూసినప్పుడు వారు కలత చెందితే, దానికి కారణం దానిలో కూడా ఆ అల్లాహ్ సౌందర్య ఛాయలను వారు గ్రహించడమే. సూర్యకిరణాల సెలయేటిలో, దాని తరంగాలు వారికి కనిపించాయి; ప్రతి నక్షత్రంలో, వారు అల్లాహ్ తేజస్సు యొక్క అద్భుత దృశ్యాన్ని చూశారు. సౌందర్యంలో కనిపించే అనుగ్రహం ఆ సత్య సృష్టికర్త యొక్క సౌందర్యాన్ని సూచిస్తుంది. ప్రతి అందమైన కన్ను ఆయన వైపే చూపిస్తుంది, మరియు ప్రతి వంకర జుట్టు పోగు ఆ ఒక్క దేవుని వైపు సంకేతం ఇస్తుంది. ప్రతి పువ్వు మరియు ప్రతి తోట ఆయన సౌందర్య మరియు దయాగుణాల తోట యొక్క పరిమళంతో పరిమళిస్తాయి.

ఆయన దానిని చాలా అందమైన రీతిలో వర్ణించారు. ఆ తర్వాత ఆయన ఇలా తెలిపారు: "నిజం ఏమిటంటే, పైకి చూస్తే వారు ఈ కోర్టు కేసుల నిమిత్తం ప్రయాణించేవారు, కానీ వాస్తవానికి, ఈ ప్రయాణాలలో కూడా, అల్లాహ్‌తో తప్ప, ఇతరుల పట్ల ఉన్న విశ్వాసం మరియు ప్రేమ బంధాలన్నీ తెగిపోయాయి." ఈ స్థితిని వివరిస్తూ ఆయన ఇలా రాస్తారు: "డల్హౌసీ యాత్ర వృత్తాంతంలో నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఆ ప్రయాణంలో కూడా, దారి పొడవునా ఉన్న దృశ్యాలను చూసి, పారే సెలయేళ్ళు మరియు పర్వతాలలోని పచ్చిక బయళ్ళు ఎంత అందంగా ఉన్నాయో అని వారు(అ) వ్యాఖ్యానించారు. ఆ విధంగా, వారు ఎల్లప్పుడూ ఆ ఒక్క శక్తిలో సంపూర్ణ లీనత స్థితిలో ఉండిపోయి, అల్లాహ్‌తో సంతృప్తిగా నిలిచారు. పగలైనా, రాత్రైనా, వారు ఒంటరిగా ఉన్నా, ఇతరులతో ఉన్నా, ఆ అల్లాహ్ స్మరణ వారి హృదయం నుండి ఎన్నడూ చెరిగిపోలేదు."

(హయాత్-ఎ-అహ్మద్, సంపుటి 1, పుటలు 85-87)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వివరిస్తారు: "మా గౌరవనీయ తల్లి నాకు ఇలా వివరించారు, ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై దైవవాణిని ఇలా అవతరింపజేసాడు. లేదా హుజూర్ (అ) తెలియజేశాడు. సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహీ, సుబ్‌హానల్లాహిల్ అజీమ్ ను అత్యధికంగా పఠించాలి. మా తల్లి గారు వివరించిన దాని ప్రకారం, ఈ కారణంగా, హుజూర్ (అ) దానిని ఎంత తరచుగా పఠించే వారంటే, రాత్రిపూట కూడా, అటు ఇటు నడుస్తున్నప్పుడు కూడా పఠించేవారు." వారు పడక మీద ఉన్నప్పుడు, ఈ వాక్యం వారి నాలుకపై ఉండేది."


హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇంకా ఇలా తెలిపారు. "....నేను ఈ కథనాన్ని మౌల్వీ షేర్ 'అలీ సాహిబ్‌కు చెప్పినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరచుగా 'సుభానల్లాహ్' పఠించడం తాను కూడా గమనించానని ఆయన అన్నారు."

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి గారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎల్లప్పుడూ 'సుభానల్లాహ్' పఠించడం తాను విన్నానని స్వయంగా గమనించి చెప్పారు. వారు ఆ మాటలను చాలా నెమ్మదిగా, విరామాలతో, శ్రద్ధగా మరియు సౌమ్యంగా పునరావృతం చేసేవారు. ఈ విధంగా, దానిని పునరావృతం చేయడంతో పాటు, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క గుణగణాలను ధ్యానించే వారు. (సిరాత్-ఉల్-మహ్దీ, సంపుటి 1, భాగం 1, కథనం 1, పేజీ 3)

మరల ఇలా వ్రాశారు, పీర్ సిరాజ్-ఉల్-హఖ్ సాహిబ్ నుమానీ గారు తనకు ఇలా తెలియజేశారు.హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నిద్ర విధానం ఎలా ఉండేదంటే, కొద్ది విరామాల తర్వాత వారు (అ) మేల్కొని మెల్లగా 'సుభానల్లాహ్, సుభానల్లాహ్' అని ఉచ్చరించి, ఆ తర్వాత మళ్ళీ నిద్రలోకి జారుకునే వారు. (సిరాత్-ఉల్-మహ్దీ, సంపుటి 1, భాగం 2, కథనం 310, పుట 287)

హజ్రత్ షేక్ యాఖూబ్ అలీ సాహిబ్ ఇర్ఫానీ ఇలా తెలిపారు.:హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన గురువు మరియు ఉపకారి అయిన దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ఉన్నతమైన ఆదర్శాన్ని మరియు ధన్యమైన అభ్యాసాన్ని అనుసరించి, ఏకాంతాన్ని మరియు ఒంటరితనాన్ని ఎంతో ఇష్టపడ్డారు. నిజానికి, అది వారి విచక్షణ మేరకు జరిగి ఉంటే, వారు ఎన్నడూ ఏకాంతం నుండి బయటకు వచ్చి ఉండేవారు కాదు. అనేక సందర్భాలలో, వారు తన ప్రసంగాలలో

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

మరియు రచనలలో ఈ భావనను వ్యక్తపరిచారు.

సంక్షిప్తంగా చెప్పాలంటే, ఏకాంతాన్ని, ఒంటరితనాన్ని ఇష్టపడే వారి సహజ స్వభావం, అంతర్గత సంక్లిష్ట ప్రకృతి గాఢంగా ప్రేరణ పొంది, దైవం పట్ల వారికున్న ప్రగాఢమైన ప్రేమ వారిని సర్వోన్నతుడైన అల్లాహ్ వైపు పూర్తిగా ఆకర్షించినప్పుడు, వారు తన తండ్రికి ఒక లేఖ రాశారు. ఆ లేఖను చదివితే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన చిన్నతనం నుండే లోకం పట్ల విముఖతతో ఉంటూ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో తన బంధాన్ని బలపరుచుకోవడంలో నిరంతరం నిమగ్నమై ఉండేవారని స్పష్టమవుతుంది. వారు యవ్వనంలో వ్రాసిన ఈ లేఖ, వారి స్వచ్ఛమైన స్వభావాన్ని, ఉన్నతమైన గుణాన్ని ప్రతిబింబిస్తుంది. ఆ లేఖ పర్షియన్ భాషలో వ్రాయబడింది, నేను ఆ లేఖలోని కొంత భాగాన్ని చదువుతాను. హుజూర్ (అ) తన తండ్రిని ఉద్దేశించి ఇలా వ్రాశారు:

"ఈ ప్రస్తుత కాలంలో, ప్రతి దేశంలో, ప్రతి సంవత్సరం ఏదో ఒక విపత్తు లేదా మహమ్మారి ప్రబలి, స్నేహితులను స్నేహితుల నుండి, ప్రియమైన వారిని వారి ఆత్మీయుల నుండి వేరు చేయడాన్ని నేను నా కళ్ళతో స్పష్టంగా, తీవ్రమైన ఆందోళనతో చూడగలుగుతున్నాను. ప్రళయ దినపు గందరగోళాన్ని పోలిన దృశ్యాలను సృష్టించే ప్రజ్వలించే అగ్నులను, బాధాకరమైన విపత్తులను నేను చూడని సంవత్సరం ఒక్కటి కూడా లేదు. అటువంటి పరిస్థితులను చూసి, ప్రపంచం పట్ల నా హృదయం చల్లారి పోయింది, మరియు భయంతో నా ముఖం పాలిపోయింది."

మన ప్రస్తుత కాలంలో కూడా, ప్రపంచ పరిస్థితి ప్రతి వైపు అగ్ని ఎలా రగులుతుందో మనకు గుర్తుచేస్తుంది. అందువల్ల, మనం సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో మరింత బలమైన సంబంధాన్ని పెంపొందించుకోవాలి .హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ లేఖలో ఇలా వ్రాశారు. "నేను తరచుగా షేక్ ముస్లేహ్-ఉద్-దిన్ సాదీ షిరాజీ యొక్క ఈ క్రింది ద్విపదను గుర్తుచేసుకుంటాను మరియు నా కళ్ళ నుండి వేదనతో కూడిన కన్నీరు ప్రవహిస్తుంది:

مکُن تکیہ برعمرِ نا پائیدار
مَباش ایمن از بازِیٔ رُوزگار

"ఈ నశ్వరమైన జీవితంపై ఆధారపడవద్దు; మరియు ఈ ప్రాపంచిక ప్రయత్నాల నుండి నిన్ను నీవే సురక్షితంగా భావించుకోవద్దు." అంటే, ప్రాపంచిక వ్యవహారాలలో నిమగ్నమవడం ద్వారా, ఎవరు కూడ భద్రతను పొందారని ఊహించుకోకూడదు. హుజూర్ (అ) మరల ఇలా వ్రాశారు: అంతేకాకుండా, ఆ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపయోగించిన కలం పేరు 'ఫరూఖ్ ఖాదియానీ' యొక్క కావ్య రచనల నుండి హృదయ విదారకమైన బాధను కలిగించే ఈ రెండు పద్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

بدُنیائے دُوں دل مَبنُد اے جواں
کہ وقتِ اَجَل می رَسَدُ ناگہاں

"ఓ యువకుడా!, ఈ నీచమైన ప్రపంచానికి నీ హృదయాన్ని అంటించకు; ఎందుకంటే మరణ సమయం అకస్మాత్తుగా వస్తుంది.' "నా మిగిలిన జీవితాన్ని ఏకాంతంలో గడపాలని, లౌకిక సాంగత్యం నుండి వైదొలగి, మహిమాన్వితుడైన అల్లాహ్ స్మరణలో మునిగిపోవాలని నేను కోరుకుంటున్నాను, తద్వారా నేను క్షమాపణ కోరి, నా లోపాలను సరిదిద్దుకోగలను."

ఇది చాలా సుదీర్ఘమైన లేఖ, కానీ దీని నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు ఎలాంటి కీర్తి ప్రతిష్టల మీద కోరిక లేదని, కానీ సర్వశక్తిమంతుడైన దేవునితో స్వచ్ఛమైన మరియు నిష్కపటమైన సంబంధాన్ని కలిగి ఉన్నారని స్పష్టమవుతుంది. వాస్తవానికి, వారికి ఏకాంతం పట్ల ఉన్న ప్రేమ ఎంతగా అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞకు విధేయత చూపడం తప్ప వారు ఎన్నడూ బహిరంగంగా కనిపించేవారు కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా వ్రాశారు:

"ఒకవేళ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నాకు ఏకాంతం మరియు బహిరంగ జీవితం మధ్య ఎంచుకునే అవకాశం ఇస్తే, ఆ పవిత్ర దైవం మీద ప్రమాణం చేసి చెబుతున్నాను, నేను ఏకాంతాన్నే ఎంచుకుంటాను." సర్వశక్తిమంతుడైన దేవుడే నన్ను ఆచరణాత్మక సేవారంగంలోకి ఆకర్షించాడు. ఏకాంతంలో నేను అనుభవించే ఆనందం గురించి దేవునికి తప్ప మరెవరికి తెలుసు? సుమారు 25 సంవత్సరాలు నేను ఏకాంతంలోనే ఉన్నాను మరియు లౌకిక కీర్తి పీఠంపై కూర్చోవాలని ఒక్కసారి కూడా కోరుకోలేదు. స్వభావరీత్యా, ప్రజలతో కలవడం నాకు అయిష్టంగా ఉండేది; అయినప్పటికీ, దైవిక ఆజ్ఞ నన్ను అలా చేయమని బలవంతం చేస్తోంది.

(హయాత్-ఎ-అహ్మద్, సంపుటి 1, పుటలు 111-115, అనుబంధం)

ఈ విధంగా, తన తండ్రికి లేఖ రాసి, వారు సర్వస్వం వదులుకున్నారు. అది, ఒకరకంగా చెప్పాలంటే, వారు వదులుకున్న ఒక రకమైన రాజరిక వారసత్వం. వారి తండ్రికి ఏడు గ్రామాలు ఆస్తిగా ఉండేవి, అయినప్పటికీ వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రేమ కొరకు వాటన్నిటినీ త్యజించారు.

(తారీఖ్-ఎ-అహ్మదియ్యత్, సంపుటి 1, పుట 42)

కొన్నిసార్లు, వారు (అ) ఈ విషయంలో తన అనుచరులకు కూడా సలహా ఇచ్చేవారు. మియాఁ ముహమ్మద్ మూసా సాహిబ్ ఉల్లేఖించిన దాని ప్రకారం, ఒక సందర్భంలో ఖాదియాన్‌ను సందర్శించినప్పుడు, కొత్తగా ఇస్లాం స్వీకరించిన ఒక ముస్లిం సభ్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ముందు ఇలా విన్నవించుకున్నాడు: "ప్రభూ, నాకు అనుమతి ఇవ్వండి, ఎందుకంటే నా పంట కోతకు సిద్ధంగా ఉంది. (అతనికి విస్తారమైన భూమి ఉండేది) మరియు నేను దాని పంపిణీని పర్యవేక్షించాలి (ఆ పంపిణీ రైతుల మధ్య జరిగింది)." హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు, "పంట ఎంత విస్తారముగా ఉంది?" అని అడిగారు. అతను, "ఇది గణనీయమైన పంట" అని జవాబిచ్చాడు. అప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు, "నేను అనేక గ్రామాలను విడిచిపెట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క గడపను ఎంచుకున్నాను. మీరు మరికొన్ని రోజులు ఇక్కడే ఉండాలి" అని అన్నారు.

(అస్‌హాబే అహ్మద్, సంపుటి 4, పుట 424)

మరియు ప్రతిఒక్కరు తన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరుచుకోవడానికి, మరియు ప్రాపంచిక విషయాలను అల్లాహ్‌కు వదిలివేయాలి. ఆయన తన అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు.

ఆ ప్రత్యేక సందర్భంలో, ఆ వ్యక్తి యొక్క పరిస్థితులను తెలుసుకుని, వారు అతని ఆధ్యాత్మిక శిక్షణ కోసం ఈ సలహాను ఇచ్చారు. అయితే, మరోచోట, ప్రాపంచిక బాధ్యతలను పూర్తిగా విడిచిపెట్టకూడదని కూడా వారు బోధించారు. అల్లాహ్ ప్రసాదించిన అనుగ్రహాలను కూడా విలువైనవిగా భావించాలి. అందువల్ల, కొత్తగా ఇస్లాం స్వీకరించిన ఈ వ్యక్తి యొక్క నైతిక మరియు ఆధ్యాత్మిక శిక్షణ కోసం, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అతనికి ఆ విధంగా సలహా ఇచ్చారు. ఈ విధంగా, కొన్నిసార్లు, ఒకరి ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా సలహా ఇవ్వబడుతుంది. ప్రతి వ్యక్తి తన సొంత పరిస్థితిని జాగ్రత్తగా అంచనా వేసుకోవాలి, అందువల్ల ప్రపంచంలో మునిగి పోయేంతగా అందులో లీనమవ్వకూడదు, అలాగే న్యాయమైన ప్రాపంచిక బాధ్యతలను నిర్లక్ష్యం చేసేంతగా దానికి దూరంగా ఉండకూడదు. ఇస్లాం సమతుల్యమైన మరియు సమగ్రమైన బోధనను అందిస్తుంది. కానీ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలసిన అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఎన్నడూ నిర్లక్ష్యం చేయకూడదు. ఈ విషయంలో, ప్రతి ఒకరు ఎల్లప్పుడూ దీనికి అధిక శ్రద్ధను వహించాలి.

ఈ రోజు ప్రస్తావించబడినవి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు అల్లాహ్ పట్ల గల ప్రేమ, భక్తి మరియు ఆరాధనకు సంబంధించిన కొన్ని విభిన్న అంశాలు మాత్రమే.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ రంజాన్ మాసంలో మన ఆరాధనకు సదా న్యాయం చేసే శక్తిని మనకు ప్రసాదించుగాకా!, అలాగే అల్లాహ్ ప్రేమలో మనం వృద్ధి చెందేలా అనుగ్రహించుగాకా!. తద్వారా మనం సాధ్యమైనంత వరకు రంజాన్ యొక్క ఆశీర్వాదాలను పొందుతూనే ఉంటాము మరియు ఈ ఆశీర్వాదాల ప్రభావం రంజాన్ తర్వాత కూడా కొనసాగుగాకా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనల్ని ఒక నిజమైన విశ్వాసి మరియు ముస్లిం యొక్క లక్షణాలను నిజంగా మూర్తీభవించేలా అనుగ్రహించుగాకా!. ఈ రోజులలో, ముఖ్యంగా తమపై మోపబడిన తప్పుడు ఆరోపణల కష్టాలను అనుభవిస్తున్న అహ్మదీయుల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మన అహ్మదీ సోదరులకు సుఖాన్ని ప్రసాదించుగాకా!. మీ ప్రార్థనలలో ముస్లిం ఉమ్మత్‌ను కూడా గుర్తుంచుకోండి. ప్రపంచం వినాశనం నుండి రక్షించబడాలని కూడా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అమాయక ప్రజలను ఇటువంటి కీడుల నుండి కాపాడుగాకా!, మరియు ఒకవేళ యుద్ధం లేదా వినాశనం అనివార్యమైతే, అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అమాయకులను దాని నుండి రక్షించి, అణచివేసే వారిని శిక్షించుగాకా!.




**వర్తమాన ఖలీఫా వాక్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు."**

**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

## సీరత్ ఖాతమున్నబియ్యీన్ (సల్లల్లాహు అలైహి వసల్లం):-

**రచన: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ (రజి).**

(గత సంచిక తరువాత భాగం)

రెండవ ప్రశ్న ఏమిటంటే: బలి చేయబడవలసిన వ్యక్తి (దబీహ్) ఎవరు? అంటే, ప్రవక్త ఇబ్రాహీం (అ) తన సంతానంలో ఎవరిని దేవుని మార్గంలో బలి చేయాలని సంకల్పించారు? ఈ విషయానికి సంబంధించి ముందుగా గుర్తుంచుకోవలసినది ఏమిటంటే, ఈ ప్రశ్నకు మౌలిక ప్రాధాన్యం అంతగా లేదు. ప్రవక్త ఇస్మాయీల్ (అ) గానీ, ఇస్హాఖ్ (అ) గానీ బలి చేయబడవలసిన వ్యక్తి అయినా, అది ప్రవక్త మహమ్మద్ (స) యొక్క దావాలపై లేదా ఇస్లాం యొక్క ఏ ప్రాథమిక సిద్ధాంతంపైన కూడా ప్రభావం చూపదు. అయితే, చారిత్రక దృష్టికోణంలో చూస్తే, దబీహ్ ఎవరు అన్నది పరిశోధించదగిన విషయం.

ముందుగా చెప్పినట్లుగా, మా అభిప్రాయం ప్రకారం సరైన అభిప్రాయం ఏమిటంటే దబీహ్ ప్రవక్త ఇస్మాయీల్ (అ) గారు, కాని ప్రవక్త ఇస్హాఖ్ (అ) గారు కాదు. బైబిల్‌లో ఇస్హాఖ్ (అ) బలి చేయబడవలసిన వాడిగా పేర్కొన్నప్పటికీ, మొదటగా బైబిల్ యొక్క చారిత్రక విశ్వసనీయత బలంగా లేదు; రెండవది, బైబిల్‌లోని కొన్ని వాక్యాలే ఈ వాదనను తప్పు అని చూపిస్తున్నాయి; అంతేకాక ఇస్లామీయ సంప్రదాయాలు కూడా ఇస్మాయీల్ (అ) అభిప్రాయాన్నే సమర్థిస్తున్నాయి. ఏదేమైనా, మా వాదనల సారాంశం ఈ విధంగా ఉంది:

పవిత్ర ఖుర్‌ఆన్ ప్రకారం, ఇబ్రాహీం (అ) దేవుని వద్ద నీతిమంతమైన సంతానాన్ని ప్రార్థించారు. అప్పుడు దేవుడు ఆయనకు ఓ సహనశీలుడైన కుమారుడి శుభవార్తను ఇచ్చాడు. ఆ బాలుడు కొంత పెద్దవాడైనప్పుడు, ఇబ్రాహీం (అ) తాను ఆ కుమారుణ్ని బలి చేస్తున్నట్లు ఒక స్వప్నం చూశారు. అందువల్ల, ఆయన దేవుని మార్గంలో తన కుమారుణ్ని నిజంగానే బలి చేయడానికి సిద్ధమయ్యారు. కుమారుడు కూడా దేవుని ఆజ్ఞకు పూర్తిగా లోబడిపోయాడు. అయితే, ఇబ్రాహీం (అ) తన కుమారుణ్ని పడుకోబెట్టి గొంతుపై కత్తి పెట్టబోతున్న క్షణంలో దేవుని దూత వారిని ఆ పని నుండి ఆపాడు. ఈ సంఘటన తర్వాత ఖుర్‌ఆన్‌లో ఇబ్రాహీం(అ)కు ఇస్హాఖ్ (అ) జననం గురించి శుభవార్త ఇచ్చినట్లు పేర్కొనబడింది. ఈ వివరణ ద్వారా స్పష్టమవుతున్నది ఏమిటంటే, ఇబ్రాహీం (అ) బలి చేయాలని సంకల్పించిన కుమారుడు ఇస్మాయీల్(అ)మాత్రమే, ఇస్హాఖ్ (అ) కాదు. ఖుర్‌ఆన్ ముందుగా ఇబ్రాహీం (అ) పెద్ద కుమారుడి గురించి ప్రస్తావించి, ఆ తరువాత బలి సంఘటనను అతనితో అనుసంధానిస్తుంది. ఆ తర్వాత మాత్రమే ఇస్హాఖ్ (అ) జననం గురించి చెబుతుంది. ఇస్హాఖ్ (అ) బలి చేయబడవలసినవాడై ఉంటే, ఆ సంఘటన నేరుగా ఇస్హాఖ్ (అ) అనుసంధానించబడాలి గానీ, పెద్ద కుమారుడితో కాదు.

ఖుర్‌ఆన్‌లో మరో విషయం కూడా ఉంది: దేవుడు ఇబ్రాహీం(అ)కు ఇస్హాఖ్ (అ) జననం గురించి శుభవార్త ఇచ్చినప్పుడు, అదే సమయంలో ఇస్హాఖ్ (అ) కుమారుడు యాకూబ్ (అ) గురించి కూడా శుభవార్త ఇచ్చాడు. అంటే, కుమారుడు మరియు మనవడు ఇద్దరి గురించి ఒకేసారి వాగ్దానం చేయబడింది. మొదటి నుంచే ఇస్హాఖ్ (అ) యాకూబ్ జన్మిస్తాడని భవిష్యవాణి ఉన్నప్పుడు, ఇస్హాఖ్ (అ) తనకు కుమారుడు పుట్టక ముందే శారీరకంగా బలి చేయబడతాడని ఇబ్రాహీం(అ) ఎలా అనుకునేవారు?

ఒక హదీథ్ ప్రకారం, ప్రవక్త మహమ్మద్ (స) ఇలా చెప్పేవారు: “నేను ఇద్దరు బలి చేయబడిన వారి కుమారుడిని.” వారిలో ఒకరు ఇస్మాయీల్ (అ) మరొకరు అబ్దుల్లా ఇబ్న్ అబ్దుల్ ముత్తలిబ్ . వీరిని ప్రవక్త గారి తాతగారు ఒక ప్రతిజ్ఞ కారణంగా బలి చేయాలని నిర్ణయించి, ఆయన అందుకు సిద్ధపడ్డారు. ఈ హదీస్ ద్వారా కనీసం ఒక విషయం స్పష్టమవుతుంది: ప్రవక్త మహమ్మద్ (స) అభిప్రాయం ప్రకారం బలి చేయబడవలసినవాడు ఇస్మాయీల్ (అ) గానే భావించబడాడు, ఇస్హాఖ్ (అ)కాదు.

బైబిల్ ప్రకారం, ఇబ్రాహీం (అ) సంతానంలో పెద్ద కుమారుణ్ని దేవునికి అంకితం చేసే ఆచారం ఉండేది. ఆధ్యాత్మిక అర్థంలో అంకితం చేయడం కూడా బలి చేయడమే కాబట్టి, ఈ సంప్రదాయం కూడా ఇస్మాయీల్ (అ)నే దబీహ్ అని సూచిస్తుంది. ఎందుకంటే ఇస్మాయీల్ (అ) ఇబ్రాహీం (అ) పెద్ద కుమారుడు కాగా, ఇస్హాఖ్ (అ) చిన్నవాడు.

బలి సంబంధమైన జాతీయ సంప్రదాయాలన్నీ అరబ్బులలో కనిపించేవి, ఇంకా ఇప్పటికీ ఉన్నాయి. అయితే ఇశ్రాయేలీయులలో అలాంటి సంప్రదాయాలు కనిపించవు. ఇది కూడా దబీహ్ ఇస్మాయీల్ (అ) గారేనని బలమైన ఆధారం. ఇస్హాఖ్ (అ)బలి చేయబడవలసిన వాడై ఉంటే, ఈ సంప్రదాయాలు ఇశ్రాయేలీయులలో కొనసాగాలి గానీ, ఇస్మాయీల్ (అ) సంతానంలో కాదు. ఉదాహరణకు, దేవునికి అంకితమైనవారు. అంటే నిజమైన బలి అర్థం కలిగినవారు. తల గీయించుకోకుండా ఉండేవారని బైబిల్ చెబుతుంది. అయినప్పటికీ, ఇస్హాఖ్ (అ) బలి చేయబడిన వాడని బైబిల్ చెప్పినా, ఇశ్రాయేలీ యులలో అలాంటి గుర్తింపుగా ఏ ఆచారమూ లేదు. కానీ ఇస్మాయీల్ (అ) సంతానమని చెప్పుకునే అరబ్బులలో ఈ సంప్రదాయం ఇస్లాం పూర్వం నుంచే ఉండేది మరియు ఇస్లాం తర్వాత కూడా కొనసాగింది. హజ్ సమయంలో బలి చేసే వరకు తల గీయించు కోకపోవడం అరబ్బుల ఆచారం; ఇస్లాం దానిని కొనసాగించింది. అలాగే హజ్ సమయంలో జంతువులను బలి చేయడం, ఇస్మాయీల్ (అ) స్థానంలో బలి చేయబడిన గొర్రె జ్ఞాపకార్థం. ఈ సంప్రదాయం కూడా ఇస్లాంలో కొనసాగింది. కానీ ఇశ్రాయేలీయులలో అలాంటి ఆచారం కనిపించదు. ఈ ఉదాహరణలు బలి సంప్రదాయం ఇస్మాయీల్ (అ) సంతానానికి వారసత్వంగా వచ్చినదని, ఇస్హాఖ్ (అ) సంతానానికి కాదని సూచిస్తున్నాయి.

బైబిల్ బలి స్థలాన్ని “మోరియా” అని పేర్కొంటుంది, కానీ అది ఎక్కడ ఉందో స్పష్టంగా చెప్పదు. కేవలం అది కొండ ప్రాంతమని మాత్రమే చెబుతుంది. ఈ అస్పష్టత కారణంగా యూదు మరియు క్రైస్తవ పండితుల మధ్య కూడా ఆ స్థలం గురించి విభేదాలు ఉన్నాయి. అయితే జాగ్రత్తగా పరిశీలిస్తే, ఈ పేరు మరియు వివరణ మక్కా సమీపంలోని “మర్వా” కొండకు చాలా దగ్గరగా సరిపోతాయి. భాషా భేదాల వల్ల ఉన్న చిన్న ఉచ్చారణ తేడా పెద్ద విషయం కాదు. ఇప్పుడు హజ్ సమయంలో బలి మినా వద్ద జరుగుతుందనేది నిజమే, కానీ మినా మరియు మర్వా ఒకదాని కొకటి సమీపంలోనే ఉన్నాయి. అంతేకాక, కొన్ని హదీస్‌ల ప్రకారం అసలు బలి స్థలం మర్వానే; తర్వాత యాత్రికుల సంఖ్య పెరగడంతో స్థలాన్ని కొంత దూరానికి మార్చారని చెప్పబడుతుంది.

బైబిల్ ఇస్హాఖ్ (అ)ను బలి చేయబడిన వాడిగా పేర్కొన్నప్పటికీ, అందులోని వివరాలు వాస్తవానికి ఇస్మాయీల్ (అ)కు ఎక్కువగా సరిపోతాయి. ఆది కాండములో, బలి సంఘటన వివరించబడిన చోట, ఇస్హాఖ్ (అ) ను ఇబ్రాహీం యొక్క “ఏకైక కుమారుడు” అని పిలుస్తారు. కానీ ఇస్హాఖ్ (అ) ఎప్పుడూ ఇబ్రాహీం యొక్క ఏకైక కుమారుడు కాలేదు; అయితే ఇస్మాయీల్ (అ) మాత్రం పదమూడు లేదా పద్నాలుగు సంవత్సరాల పాటు నిజంగానే ఆయన ఏకైక కుమారుడుగా ఉన్నారు. దీనివల్ల మొదట బైబిల్ కూడా ఇస్మాయీల్ (అ)ను బలి చేయబడిన వాడిగా పేర్కొన్నదని, తర్వాత జాతీయ విభేదాల కారణంగా యూదు పండితులు ఆ పేరును ఇస్హాఖ్ (అ)గా మార్చారని, కానీ కొన్ని వివరాలు మాత్రం మారకుండా మిగిలిపోయి ఆ మార్పును బహిర్గతం చేస్తున్నాయని తెలుస్తుంది.

అలాగే, ఇబ్రాహీం (అ) తన కుమారుణ్ని బలి చేయకుండా ఆపబడిన తర్వాత, దేవుడు ఆయనతో ఇలా అన్నాడని బైబిల్ చెబుతుంది: “నీవు, నీ ఏకైక కుమారుణ్ని కూడా నాకు నిరాకరించలేదు కాబట్టి, నేను నీ సంతానాన్ని మహా ఆశీర్వాదంతో ఆశీర్వదిస్తాను; నీ సంతానము ద్వారా భూమి మీదున్న సమస్త జనములు ఆశీర్వదించబడతారు.” ఈ మాటలు బలి చేయబడవలసిన కుమారుని వంశంలో సమస్త మానవ జాతికి పంపబడబోయే గొప్ప ప్రవక్త జన్మిస్తాడని సూచిస్తున్నాయి. ఈ వాగ్దానం ప్రవక్త మహమ్మద్ (స) ద్వారా నెరవేరింది, ఎందుకంటే వారే సమస్త మానవ జాతికి పంపబడిన ప్రవక్త. వారు (స)ఇలా చెప్పారు: తనకు ముందు వచ్చిన ప్రవక్తలు ప్రత్యేక జాతులకే పంపబడ్డారని, కానీ తాను సమస్త మానవాళి కొరకు పంపబడ్డాను. దీనికి విరుద్ధంగా, చివరి ఇశ్రాయేలీయ ప్రవక్త యేసు నజరేయుడు ఇలా అన్నాడు: “నేను ఇశ్రాయేలు ఇంటి తప్పిపోయిన గొర్రెల కొరకు మాత్రమే పంపబడ్డాను,” మరియు “పిల్లల ఆహారాన్ని తీసుకొని కుక్కల ముందుకు వేయడం సరికాదు,” అని అన్యజనులను ఉద్దేశిస్తూ అన్నాడు.

ఇశ్రాయేలీయ ప్రవక్తల పరిమిత మిషన్‌తో పోలిస్తే, ప్రవక్త మహమ్మద్ (స) యొక్క విశ్వవ్యాప్త సందేశం స్పష్టమైన ఆధారం. ఇబ్రాహీం(అ) తన కుమారుణ్ని బలి చేయడానికి సిద్ధపడినందుకు ప్రతిఫలంగా ఇవ్వబడిన “సమస్త జనములకు ఆశీర్వాదం” అనే వాగ్దానం, ఇస్హాఖ్ (అ) సంతానంలో లేదు, ఇస్మాయీల్ (అ) సంతానంలోనే నెరవేరింది. అందువల్ల, దబీహ్ ఇస్మాయీల్ (అ) గారు మాత్రమే.

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:
**“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”**
(కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.**
(మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb***

అంతేగాని ఇస్‌హాఖ్ (అ) మాత్రం కాదు.

ఈ చర్చను ముగించే ముందు, హాజర (హాగర్) గురించి కొందరు పక్షపాత క్రైస్తవులు చేసిన మరో అభ్యంతరానికి సమాధానం ఇవ్వడం కూడా అవసరం. వారు " హాజర కేవలం ఒక దాసి మాత్రమేనని, ఇబ్రాహీం ప్రవక్త యొక్క నిజమైన భార్య సారా అని. అలాగే దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక దాసి వంశం నుండి వచ్చారని" ఆరోపిస్తుంటారు.

ఈ అభ్యంతరానికి సంబంధించి మొదట గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, ఇది పూర్తిగా అసూయ మరియు శత్రుత్వం నుండి ఉద్భవించింది. ఒకే శ్వాసలో రెండు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను ఒకేసారి చెప్పడం సాధ్యం కాదు. ఒకవైపు దైవ ప్రవక్త (అలైహిస్సలాం) ఇస్మాయీల్ వంశానికి చెందిన వారు కాదని, మరోవైపు వారు ఒక దాసి వంశానికి చెందిన వారని చెప్పడం. ఈ రెండు మాటలు పరస్పరం విరుద్ధమైనవి. కానీ ఒక అభ్యంతరం నిలవకపోతే దాని స్థానంలో మరొకదాన్ని ఉంచాలనే ఉద్దేశంతో ఇవి రెండూ కలిసి ప్రస్తావించ బడుతున్నాయి. వాస్తవానికి ఈ రెండు అభ్యంతరాలు తప్పు మరియు నిరర్థకమైనవి.

దైవ ప్రవక్త (స) ఇస్మాయీల్ వంశానికి చెందినవారని చెప్పే విషయం ఇప్పటికే పైగా వివరించబడింది. ఇక హాజర గురించి వచ్చిన అభ్యంతరానికి సంబంధించి, మొదటగా ఆమె దాసి అని నిర్ధారించే స్పష్టమైన ఆధారం లేదు. అరబిక్ రచనల్లో ఆమె కోసం సాధారణంగా "జారియా" అనే పదం ఉపయోగించ బడుతుంది, దీనికి "దాసి" లేదా "యువతి" అనే రెండు అర్థాలు ఉండవచ్చు.

అయితే హాజరా ఒకప్పుడు దాస్య స్థితిలో ఉన్నారని అనుకున్నా కూడా, ఇబ్రాహీం ప్రవక్త (అలైహిస్సలాం) ఆమెను వివాహం చేసుకున్న తర్వాత ఆమెను భార్యగానే గౌరవించారని, దాసిగా కాదు అనే విషయాన్ని నిరాకరించలేము.

ఒక తాత్కాలిక దాస్య స్థితిని తప్పుగా భావిస్తే, అభ్యంతరం చెప్పేవారు సారా కూడా అలాంటి పరిస్థితి నుండి పూర్తిగా విముక్తురాలు కాదని గుర్తుంచుకోవాలి. ఇబ్రాహీం ప్రవక్త (అలైహిస్సలాం) ఈజిప్టుకు వెళ్లినప్పుడు, ఈజిప్టు రాజు సారాను ఆయన నుండి తీసుకుని తన గృహంలో (హరమ్‌లో) ఉంచి, ఆ తరువాత ఆమెను విడుదల చేశాడు అనే విషయం స్థిరమైన చరిత్రగా ఉంది.

అదే విధంగా, ఇస్రాయీల్ సంతానానికి మూలపురుషుడైన యూసుఫ్ (యోసేపు) ప్రవక్త ఈజిప్టులో దాసుడిగా అమ్మబడిపోయి, చాలా కాలం ఆ స్థితిలో జీవించిన విషయం పాఠశాల పిల్లలకూ తెలిసినదే.

అందువల్ల, హాజరా జీవితంలో ఏదైనా భాగం దాస్య పరిస్థితిలో గడిచిందని అనుకున్నా, అది నిందించదగిన విషయం కాదు.

అయితే నిజం ఏమిటంటే, ఆమె దాసి అనే విషయమే నిరూపించబడలేదు. వాస్తవంగా నిర్ధారించబడినది ఏమిటంటే, ఈజిప్టు రాజు తన తప్పు తెలుసుకున్న తర్వాత ఇబ్రాహీం మరియు సారా మహిమను చూసి ఆశ్చర్యపడి, కేవలం సారాను విడుదల చేయడమే కాకుండా, తన గృహంలోని ఒక గౌరవనీయమైన యువతిని ఇబ్రాహీం మరియు సారాకు బహుమతిగా ఇచ్చాడు. ఆ యువతియే హాజరా.

బైబిల్ మరియు ఇస్లామిక్ సంప్రదాయాలు రెండింటిలోనూ ఈజిప్టు రాజు ఇబ్రాహీం మరియు సారాల గొప్పతనాన్ని గుర్తించి ఆశ్చర్యపోయాడని చెప్పబడింది. అందువల్ల హాజరా ఆ రాజు సన్నిహిత బంధువుల్లో ఒకరిగా ఉండి, తన గత తప్పుకు పరిహారంగా ఆమెను ఇబ్రాహీం మరియు సారాకు సమర్పించి ఉండవచ్చని భావించడం అసంభవం కాదు. తరువాత ఆమెను దాసిగా పరిగణించి ఉండవచ్చు.

ఇది కేవలం ఊహ మాత్రమే కాదు, కొందరు పురాతన పండితులు దీన్ని నిజంగా కూడా పేర్కొన్నారు. ఉదాహరణకు, దెబ్‌షలోం అనే యూద పండితుడు తన తోరా వ్యాఖ్యానంలో హాజరా ఈజిప్టు రాజు స్వయానా కుమార్తె అని, సారా యొక్క అద్భుత స్థితిని చూసి ఆమెకు సేవ చేయడానికి ఇచ్చాడని వ్రాశాడు.

సంక్షేపంగా చెప్పాలంటే, ఆమె దాసి అన్న ఆరోపణ పూర్తిగా తప్పు. అయితే ఊహాత్మకంగా దాస్యం ఉన్నదని అనుకున్నా కూడా, అది నిందకు కారణం కాదు. ఎందుకంటే ఆ కాలంలో ఒక నిర్దోషి వ్యక్తిని బలవంతంగా స్వేచ్ఛ నుండి దూరం చేసి బందీగా ఉంచడం సాధారణంగా జరిగేది.

ఇది దాస్యం అనే అర్థమైతే, ప్రపంచంలో ఏ గౌరవనీయమైన స్వతంత్ర జాతీ కూడా ఈ దోషం నుండి పూర్తిగా విముక్తమని చెప్పలేము.

ఇస్రాయీల్ సంతానం కూడా దీర్ఘకాలం ఈజిప్టులో, తరువాత బాబిలోన్లో దాస్య స్థితిలో ఉన్నారు. అయినప్పటికీ, దాని కారణంగా వారి ప్రవక్తలు లేదా రాజులను "దాసుల సంతానం" అని పిలవలేము. అలాగే సారా తాత్కాలికంగా ఈజిప్టు రాజు గృహంలో ఉండడం లేదా యూసుఫ్ ప్రవక్త దాసుడిగా జీవించడం కూడా వారి వంశానికి నిందగా పరిగణించలేము.

దీనిని బాగా అర్థం చేసుకోండి.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పేజి 80-85. రచన: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు)

(తదుపరి సంచికలో చదువుము).

**(1వ పేజీ తరువాత తఫ్సీర్)**

గఫూర్ (మహా క్షమాశీలి) అనే నామాన్ని పలికి ఆయన క్షమాగుణాన్ని ధ్యానిస్తే,క్రమంగా అల్లాహ్ తఆలా యొక్క సంపూర్ణ రూపం మీ మనస్సులో ఏర్పడుతుంది. ప్రేమకు, ప్రియమైన వాడు ప్రత్యక్షంగా ఉండాలి లేదా కనీసం అతని రూపం మనస్సులో ఉండాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) ఈ సత్యాన్ని తన ఒక పంక్తిలో ఇలా వ్యక్తం చేశారు:

"ప్రత్యక్ష దర్శనం సాధ్యం కాకపోతే, కనీసం ఆయన మాట అయినా వినిపించాలి,

ప్రియుడి సౌందర్యం ప్రత్యక్షంగా కనిపించకపోయినా, దాని ఏదో ఒక గుర్తు అయినా కనిపించాలి."

అనగా, ప్రియమైన వ్యక్తి ప్రత్యక్షంగా కనిపించకపోయినా, కనీసం ఆయన స్వరం వినిపించాలి లేదా ఆయన సౌందర్యానికి ఏదో ఒక సంకేతం కనిపించాలి.

అందువల్ల, మనం రబ్బ్ (ప్రభువు), రహ్మాన్ (అత్యంత కరుణామయుడు), రహీమ్ (అత్యంత దయామయుడు), మాలికె యౌమిద్దీన్ (న్యాయదినాధిపతి), సత్తార్, గఫ్ఫార్ (మహా క్షమాపరుడు), ఖుద్దూస్, ముహైమిన్ (రక్షకుడు), సలామ్ (శాంతి ప్రసాదించేవాడు), జబ్బార్ (సర్వశక్తిమంతుడు), ఖహ్హార్ (సర్వాధికారి) మరియు ఇతర దైవ గుణాలను మనస్సులో బలంగా నాటుకుంటే, అల్లాహ్ తఆలా యొక్క ఒక రూపం మన ముందుకు వస్తుంది. దాని ఫలితంగా ఆయనపై ప్రేమ మన హృదయాలలో పెరుగుతుంది.

సారాంశంగా చెప్పాలంటే, దైవ గుణాలను పదే పదే జ్ఞాపకం చేసుకోవడం ద్వారా అల్లాహ్ యొక్క రూపం మన మనస్సులో ఏర్పడుతుంది. ఆ రూపం ద్వారానే ప్రేమ పుడుతుంది. అందుకే అల్లాహ్ తఆలా చెబుతున్నాడు: పిల్లలు తమ తల్లిదండ్రులను కలుసు కోవాలని ఎంతగా తహతహలాడుతారో, అదే విధంగా మీరు కూడా అల్లాహ్‌తో ఆధ్యాత్మిక సంబంధాన్ని కలిగి ఉండాలి. మీ ప్రశాంతత, మీ ఆనందం అన్నీ అల్లాహ్‌తోనే అనుసంధానమై ఉండాలి, ఎందుకంటే మీ ఆధ్యాత్మిక జీవితం ఆయనపైనే ఆధారపడి ఉంది.

హజ్ అనంతరం అల్లాహ్ జ్ఞాపకంపై దృష్టి పెట్టమని చెప్పడం ద్వారా, ఇప్పుడు మీకు అల్లాహ్‌తో ఒక ఆధ్యాత్మిక బంధం ఏర్పడిందని కూడా సూచించ బడింది. కాబట్టి, ఒక చిన్నపిల్లాడు తన తల్లిదండ్రుల ప్రేమాభిమానాల నీడలో జీవిస్తూ వారి గుణాలను తనలో అలవర్చుకోవడానికి ప్రయత్నించినట్లే, మీరు కూడా అల్లాహ్ గుణాల ప్రతిబింబంగా మారి, ఆయన కరుణ మరియు ప్రేమ నీడలో మీ జీవితాన్ని గడపాలి.

తరువాత అల్లాహ్ ఇలా అంటున్నాడు: "అవ్ అషద్ద జిక్‌రన్ అనగా లేదా అంతకన్నా ఎక్కువగా జ్ఞాపకం చేసుకోండి" ముందుగా మేము మీకు మీ పూర్వీకులను జ్ఞాపకం చేసుకున్నట్లే అల్లాహ్‌ను జ్ఞాపకం చేసుకోమని చెప్పాము. అయితే ఈ ఆదేశం ఇంకా ఉన్నత ఆధ్యాత్మిక స్థాయికి చేరని వారికోసం మాత్రమే. కానీ తమ తల్లిదండ్రుల ప్రేమలో కూడా అల్లాహ్ ప్రేమనే మూలంగా చూసే వారు, మరియు అల్లాహ్‌తో పోలిస్తే అన్ని లోక సంబంధాలను అతి తక్కువగా భావించే వారు, అల్లాహ్‌ను అలా స్మరించాలి, దానికి ఏ లోక సంబంధమూ సరి తూగకూడదు; తల్లిదండ్రుల జ్ఞాపకమూ దాని ముందు చాలా చిన్నదిగా కనిపించాలి.

**(తఫ్సీర్-ఎ-కబీర్, సంపుటి 2, సూరహ్-బఖరా, సూక్తి 201 వ్యాఖ్యానం)**

### ఉపశాఖల వార్షిక సమావేశాలు ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారు మజ్లిస్ అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్యా, అత్ఫాలుల్ అహ్మదియ్యకు చెందిన వార్షిక సమావేశాలు ఖాదియాన్ కొరకు 23, 24, 25 అక్టోబర్ 2026 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. కావున నేటి నుండే ఈ పవిత్ర సమావేశాలలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సమావేశాలతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక సమావేశాలు అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ అందరికి ఉత్తమ ప్రతి ఫలములు అందించు గాక!

### లజ్నా ఇమాఉల్లాహ్ వార్షిక సమావేశాలు ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారు లజనా ఇమాఉల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్యకు చెందిన వార్షిక సమావేశాలు ఖాదియాన్ కొరకు 23, 24, 25 అక్టోబర్ 2026 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. కావున నేటి నుండే ఈ పవిత్ర సమావేశాలలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సమావేశాలతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక సమావేశాలు అన్ని విధాలా విజయ వంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ అందరికి ఉత్తమ ప్రతి ఫలములు అందించు గాక!

**సీరతుల్ మహ్దీ ( అలైహిస్సలాతు వస్సలాం):-**

**రచన: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ (రజి).**

**పరిచయం:-**

ఖాదియాన్‌కు చెందిన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు, అహ్మదియ్య జమాత్ స్థాపకులు, పంజాబ్‌లోని ప్రసిద్ధ మొఘల్ వంశానికి చెందినవారు. క్రీస్తుశకం 1530 ప్రాంతంలో, చక్రవర్తి బాబర్ పాలన కాలంలో, వారి పూర్వీకులలో ఒకరైన మిర్జా హాది బేగ్ సాహెబ్ (తైమూర్ మామ అయిన హాజీ బర్లాస్ వంశస్థుడు) తన స్వదేశాన్ని విడిచి భారతదేశానికి వచ్చారు. వారు లాహోర్‌కు ఈశాన్య దిశగా సుమారు డెబ్బై మైళ్ల దూరంలో, బియాస్ నది సమీపంలోని ఒక ప్రాంతంలో స్థిర పడ్డారు. ఆ ప్రాంతం మొదట "ఇస్లాంపూర్ ఖాజియాన్"గా ప్రసిద్ధి చెందింది. కాలక్రమేణా అది "ఖాజియాన్"గా, తరువాత "ఖాదియాన్"గా మారింది.

1876 వరకు వారి జీవితం ఎక్కువగా వ్యక్తిగతంగానే కొనసాగింది. ఆ తరువాత దైవ నిర్ణయం వారిని అజ్ఞాత జీవితం నుండి వెలికి తీసి, ప్రపంచ సంస్కరణ కోసం ఎన్నుకుంది. ఇస్లాం మత రక్షణార్థం వారి రచించిన తొలి ముఖ్య గ్రంథం "బరాహీన్-ఎ-అహ్మదియ్యా" ప్రచురితమైంది. ఈ గ్రంథంలో వారు ఇస్లాం సత్యత్వాన్ని, పవిత్ర ఖుర్‌ఆన్ మహిమను, అల్లాహ్ తాలా గుణగణాలను వివరించడంతో పాటు, తాను దైవ ప్రకటనలను స్వీకరించే వ్యక్తినని కూడా ప్రకటించారు. నిరాశలో ఉన్న ముస్లింలలో ఈ గ్రంథ ప్రచురణ కొత్త ఉత్సాహాన్ని నింపింది. నలు వైపుల నుంచి వారిని ఇస్లాం పరిరక్షకుడిగా, విజయవంతమైన నాయకుడిగా ప్రశంసించారు.

1882 మార్చిలో, తన దైవిక నియామకానికి సంబంధించిన తొలి ప్రకటన (వహీ) వారికి లభించింది. అల్లాహ్ తఆలా వారిని ఇస్లామీయ సంప్రదాయాలలో పేర్కొన్న ఇమామ్ మహ్దీ మరియు వాగ్దాన మసీహ్ స్థానానికి నియమించి, వారి ప్రకటనకు మద్దతుగా అనేక సూచనలు, అద్భుతాలను చూపించాడు. ఫలితంగా 1889 మార్చిలో వారు (అ) అహ్మదియ్యా జమాఅత్‌ను స్థాపించారు.

ఇస్లాం కోసం వారు (అ) చేసిన సేవ, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పట్ల వారికున్న అపార ప్రేమ, ఏకదైవారాధన పట్ల వారికున్న నిబద్ధత, అలాగే వారి ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చూసి సత్యాన్వేషకులు వారి ప్రకటనలను అంగీకరించారు. తీవ్ర వ్యతిరేకతల మధ్య కూడా ఈ ధార్మిక సమాజం నిరంతరం అభివృద్ధి చెందింది. వారి భవిష్యవాణులు నెరవేరిన సూచనలను చూసి చాలామంది విశ్వసించగా, మరికొందరికి అల్లాహ్ ప్రత్యక్ష మార్గనిర్దేశం కలిగింది. వారి శిక్షణలో ఈ ప్రజలు ఆధ్యాత్మికంగా పరివర్తన చెంది, భక్తి మరియు పవిత్రతలో ఉన్నత స్థాయిలను సాధించారు.

ఈ విశ్వాసుల సమాజం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం)ను ఒక ప్రత్యేక దృష్టితో చూసి, వారిలో అసాధారణమైన నైతిక మహోన్నతత్వాన్ని గుర్తించింది. వారి సాక్ష్యాలు మరియు జ్ఞాపకాలు ఈ గ్రంథమైన "సీరతుల్ మహ్దీ" లో నమోదు చేయబడ్డాయి.

అంతేగాకా, ఈ సంకలనంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యతకు మద్దతుగా ప్రత్యక్షమైన సూచనల వివరణలు, వారి(అ) కుటుంబ నేపథ్యం, మరియు అహ్మదియ్య జమాఅత్ చరిత్రలోని ముఖ్య సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సంప్రదాయాలను సేకరించి, క్రమబద్ధీకరించిన ఘనత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ (రజియల్లాహు అన్హు) గారిదే.

ఈ గ్రంథం యొక్క మొదటి భాగం 1923లో ప్రచురించబడింది. 1935లో రెండవ ముద్రణ వెలువడింది, అందులో సవరణలు మరియు వివరణాత్మక గమనికలు చేర్చబడ్డాయి. రెండవ భాగం 1927లో ప్రచురించబడగా, దాని సవరించిన సంచిక 1935లో వెలువడింది. సీరతుల్ మహ్దీ మూడవ భాగం 1939లో ప్రచురించబడింది.

ఇప్పుడు, అరవై ఎనిమిది సంవత్సరాల తరువాత, అహ్మదియ్యా ఖిలాఫత్ శతాబ్ది ఉత్సవం సందర్భంగా ఈ మూడు భాగాలు ఒకే సంపుటిగా ప్రచురించ బడుతున్నాయి. మరియు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ (రజి)గారు తన జీవిత కాలంలో ప్రచురించ లేకపోయిన రెండు అప్రచురిత సంప్రదాయాల సంకలనాలు కూడా రెండవ సంపుటిలో చేర్చబడ్డాయి. ప్రస్తుత సంచికలో పొరపాట్లు సరిచేయబడి, వారే రాసిన వివరణాత్మక గమనికలు తగిన చోట్ల చేర్చబడ్డాయి.

ఈ సంప్రదాయాల సంకలనాన్ని గురించి వారు (రజి) ఇలా వ్రాశారు: "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) గారి జీవిత సంఘటనలు మరియు వారి (అ) వాక్యాలలో అంతటి ఆధ్యాత్మిక ప్రభావం, జీవనదాయకమైన శక్తి నిక్షిప్తమై ఉన్నాయి కాబట్టి, కొన్ని సందర్భాల్లో ఒకే ఒక వృత్తాంతం కూడా మనిషి జీవితాన్ని పూర్తిగా మార్చగలదు. అయితే ఆ ప్రభావం ప్రధానంగా పాఠకుని హృదయ స్థితిపై మరియు అంతకంటే ముఖ్యంగా అల్లాహ్ అనుగ్రహంపై ఆధారపడి ఉంటుంది.

కాబట్టి, ఈ సంకలనం చదివే వారందరికీ అల్లాహ్ దీనిని శుభప్రదకరంగా చేయాలని, దీని మంచి లక్షణాల ద్వారా వారు లాభపడాలని, దీని లోపాల వల్ల కలిగే హానినుండి వారు రక్షించబడాలని, అలాగే నా హృదయంలో ఉన్న ఉన్నత లక్ష్యాన్ని ఇది నెరవేర్చాలని నేను ప్రార్థిస్తున్నాను."

అల్లాహ్ తఆలా హజ్రత్ మియాఁ సాహిబ్ గారి ఈ ప్రార్థనను ఆమోదించి, పాఠకులు ఈ గ్రంథం ద్వారా సంపూర్ణంగా లాభపడేలా చేయుగాకా! ఆమీన్.

ఈ సంచిక యొక్క టైప్‌సెట్టింగ్‌ను ప్రచురణ విభాగానికి చెందిన గౌరవనీయులైన నఫీస్ అహ్మద్ చీమా సాహిబ్ నిర్వహించారు. పేజీ అమరికను జపాన్ మాజీ మిషనరీ అయిన గౌరవనీయులైన ఫహీమ్ అహ్మద్ ఖాలిద్ సాహిబ్ రూపొందించారు. ప్రూఫ్ రీడింగ్ మరియు సూచనల పరిశీలనలో స్పెయిన్ మాజీ మిషనరీ ముహమ్మద్ యూసుఫ్ షాహిద్ సాహిబ్, జమాత్ మురబ్బీ జఫర్ అలీ తాహిర్ సాహిబ్, మరియు సజ్జాద్ అహ్మద్ సాహిబ్ నాకు సహకరించారు. వీరందరి కోసం దుఆలు చేయవలసిందిగా కోరుతున్నాను.

వినయపూర్వకంగా,
సయ్యద్ అబ్దుల్ హై
ప్రచురణల సంచాలకుడు
ఫిబ్రవరి 2008.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఈ విధముగా ఇలా పేర్కొన్నారు. "నేను కూడ మూసా ప్రవక్త ఉత్తరాధికారి అయినా మసీహ్ నడవడికలోనే పంపబడ్డాను. ఏ విధముగానైతే హజ్రత్ ఈసా అలైహిస్సలాం దయ, కరుణ వంటి బోధనలను బోధించారో నేను కూడ దయ, కరుణ మరియు సంధి, సామరస్య ములతో కూడిన ఇస్లామీయ బోధనలతో ముహమ్మద్ (స) ప్రవక్త ఉత్తరాధికారిగా పంపబడ్డాను. అంతేగాకా ధార్మిక యుద్ధాలను రూపుమాపుటకు అవతరించాను. నేటి కాలపు ఖుర్‌ఆన్ కరీం బోధనలను వ్యాపింపజేయునట్టి కాలము. "**

**(అర్బయీన్, రూహానీ ఖజాయిన్ సంపుటి 17, పేజి 344)**

**ఇది ఖడ్గపు జిహాద్ కాలము కాదు. కావున ఇస్లామీయ బోధనలను వ్యాపింప జేయుటకు కలంతో చేపట్టు మరియు ప్రచారపు జిహాద్‌లను కొనసా గించాలి. ఇట్టి జిహాద్‌ను కొనసాగించుటకు ఏ విధముగానైతే ఇస్లాం ప్రారంభ కాలంలో త్యాగాలను చేయవలసి వచ్చిందో అదే విధముగా నేడు కూడ ధన, మాన, ప్రాణ, అర్థికములను కూడ త్యాగము చేయవలసిన అవసరం ఉన్నది.**

**నేటి కాలంలో సంపన్నులుగా పరిగణించబడుటకు ప్రపంచంలో (ప్రతి ఒక్కరు ) తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు ధార్మికతను మర్చిపోయారు. ప్రాపంచిక సాధనకై అమితమైన ఆసక్తిని పెంచుకుంటున్నారు......... అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. నిజానికి అల్లాహ్ తెల్పినట్లుగా ఇలాంటి పరిస్థితులలో ధార్మిక ప్రచారం కోరకు చేయునట్టి త్యాగాలే అల్లాహ్ తాలా యొక్క సామీప్యతను మరియు సఫలీకృతములను పొందునట్టి వ్యాపారములు. ఈ వాస్తవములనే అల్లాహ్ తాలా నేను చదివి వినిపించిన ఈ సూక్తులలో ప్రస్తావించాడు. కావున, ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్అలైహిస్సలాం గారి కాలమై నందున నేడు ఆర్థిక పరమైన జిహాద్‌కు ఒక ప్రత్యేక గలదు. దీని వలన మనస్సు కూడ పరిశుభ్రమ వుతుంది. అల్లాహ్ తాలా ప్రీతి మరియు అతని సామీప్యత లభిస్తుంది.**

**(12వ పేజీ తరువాత)**

అల్లాహ్ తఆలా తన మహత్తర సహాయంతో బలపరచుగాకా!, హుజూర్-ఏ-అన్వర్ సెక్రటరీ నాసిరాత్‌ను పరదా ప్రమాణం గురించి అడిగి, నాసిరాత్ సెక్రటరీ తానే పరదాలో ఒక ఉత్తమ ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఎందుకంటే చిన్నపిల్లలు తమ సెక్రటరీని చూసి నేర్చుకుంటారు. సెక్రటరీ పరదా ప్రమాణం మంచి స్థాయిలో ఉంటే, పిల్లల పరదా ప్రమాణం కూడా మంచి స్థాయిలో ఉంటుంది.

హుజూర్-ఏ-అన్వర్ నాసిరాత్ సిలబస్ గురించి అడిగి, వార్షిక క్విజ్ కోసం ఏ పుస్తకాన్ని ఎంపిక చేశారో కూడా తెలుసుకున్నారు. హుజూర్ ఇలా అన్నారు: మొదటగా వార్షిక క్విజ్ కార్యక్రమం క్రమబద్ధంగా నిర్వహించాలి. రెండవది, మొత్తం పుస్తకాన్ని ఇవ్వడానికి బదులుగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) గారి పుస్తకాలలోని రెండు పేజీలను మాత్రమే ప్రతి సారి ఎంపిక చేయాలి. లేదంటే అది నాసిరాత్ పిల్లలకు కష్టమవుతుంది.

హుజూర్-ఏ-అన్వర్ ఇంకా ఇలా సూచించారు: నాసిరాత్ బాలికలతో వ్యాసాలు కూడా రాయించాలి మరియు అందుకు సరైన అంశాలు నిర్ణయించాలి. ఉదాహరణకు ఒక అంశం: "మనం ఎందుకు అహ్మదీలు?" కావచ్చు. హుజూర్ ఇలా తెలిపారు : బాలికలు తమ ధార్మిక మరియు నైతిక ప్రమాణాలను పెంచుకోవాలి మరియు తాము ఎందుకు అహ్మదీలు అన్నది తెలుసుకోవాలి. ఇజ్తిమా సందర్భాలలో ప్రసంగాల అంశాలలో అల్లాహ్ తఆలా, మన దేవుడు, ఖిలాఫత్-ఏ-అహ్మదియ్యా, ఖిలాఫత్ శుభములు, మానవ సేవ, ఇతరులకు సహాయం చేయడం మరియు మానవాళికి సేవ చేయడం వంటి అంశాలు కూడా ఉండాలని హుజూర్ చెప్పారు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్, 13 -19 డిసెంబర్ 2013)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 04 JUN 2026, Issue No - 23

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆస్ట్రేలియా పర్యటన 2013.

**19 అక్టోబర్, శనివారం, 2013:- (గత సంచిక తరువాత)**

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులపై జరుగుతున్న వ్యవహారాలు మరియు హింస దృష్ట్యా, అక్కడి అహ్మదీయ్య సమాజ భవిష్యత్తు ఏమిటి? అని జర్నలిస్ట్ ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు సమాధానంగా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తాలా ఇలా పేర్కొన్నారు: ఈ దౌర్జన్యాలు మరియు కష్టాల మధ్య కూడా జమాత్ స్థిరంగా నిలిచి ఉంది మరియు అన్ని విధాల హింసను సహిస్తోంది. అన్యాయానికి వ్యతిరేకంగా చట్టం సహాయం చేస్తే మంచిదే. లేకపోతే మేము అల్లాహ్ సన్నిధిలో వినయంగా ప్రార్థిస్తాము. ఈ హింసలను భరించలేని వారు పాకిస్తాన్‌ను విడిచి ఆస్ట్రేలియా మరియు ఇతర పాశ్చాత్య దేశాలలో స్థిరపడ్డారు. ఇది పాకిస్తాన్ దురదృష్టం, ఎందుకంటే దేశంలోని ప్రతిభావంతమైన మరియు సృజనాత్మక మేధస్సులు డాక్టర్లు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు తదితరులు ఆయా దేశాన్ని విడిచి వెళ్తున్నారు. దీని నష్టాన్ని పాకిస్తాన్‌యే అనుభవిస్తోంది. మేము అహ్మదీయులము పాకిస్తాన్ నిర్మాణంలో భాగస్వాములమయ్యాము. దేశ నిర్మాణంలో మా పాత్ర చాలా గొప్పది. ఒక అహ్మదీ అయిన చౌదరి మహమ్మద్ జఫరుల్లా ఖాన్ సాహిబ్ (రజి) ను పాకిస్తాన్ తొలి విదేశాంగ మంత్రిగా ఖాయిదే ఆజమ్ గారు నియమించారు. నేడు వారి పేరు కూడా పాఠశాల పుస్తకాల నుండి, పాఠ్యాంశాల నుండి తొలగించబడింది. దీనికంటే పెద్ద దురదృష్టం ఇంకేముంటుంది?.

హుజూర్ ఇలా అన్నారు: "అల్లాహ్ కృపతో అహ్మదీలు అక్కడ ఉన్నారు, అక్కడే ఉంటారు, చివరి శ్వాస వరకు అక్కడే జీవిస్తారు. ఈ దౌర్జన్యాలు చేస్తున్నవారికి అల్లాహ్ మార్గదర్శకత్వం మరియు వివేకం ప్రసాదించాలని, వారు అన్యాయాన్ని విడిచిపెట్టాలని మేము ప్రార్థిస్తున్నాము."

ఈ ఇంటర్వ్యూ కార్యక్రమం ఉదయం 11:30 గంటలకు ముగిసింది.

**వ్యక్తిగత మరియు కుటుంబ సమావేశాలు:-**

ఆ తరువాత నిర్ణయిత కార్యక్రమం ప్రకారం కుటుంబ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం సమావేశంలో 47 కుటుంబాలకు చెందిన 190 మంది తమ ప్రియమైన ఇమామ్‌ను కలుసుకునే భాగ్యాన్ని పొందారు. ఈ కుటుంబాలు సిడ్నీలోని బ్లాక్‌టౌన్ మరియు మార్స్‌డెన్ పార్క్ జమాత్‌లకు చెందినవి. ఈ ఆనందమయ సందర్భంలో ప్రతి కుటుంబానికి హుజూర్‌తో వ్యక్తిగత ఫోటోలు తీసుకునే అవకాశం లభించింది. ప్రేమపూర్వకంగా హుజూర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెన్నులు మరియు చిన్న పిల్లలకు చాక్లెట్లు బహూకరించారు.

ఈ సమావేశాలు మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగాయి. అనంతరం హుజూర్ బైతుల్ హుదా మస్జిద్‌కు విచ్చేసి జొహర్ మరియు అసర్ నమాజులను కలిపి చదివించారు. నమాజ్‌ల అనంతరం హుజూర్ తన నివాసానికి తిరిగి వెళ్ళిపోయారు.

**లజ్నా ఇమాఇల్లాహ్ ఆస్ట్రేలియా జాతీయ కార్యవర్గ సభ్యురాల్లతో హుజూర్ సమావేశం:-**

కార్యక్రమం ప్రకారం సాయంత్రం 6:15 గంటలకు హుజూర్ బైతుల్ హుదా మస్జిద్‌కు విచ్చేశారు, అక్కడ లజ్నా ఇమాఇల్లాహ్ ఆస్ట్రేలియా జాతీయ కార్యవర్గ సభ్యురాల్లతో సమావేశం ప్రారంభమైంది.

హుజూర్ జనరల్ సెక్రటరీని స్థానిక శాఖల నుండి నెలవారీ పనితీరు నివేదికలు ఎలా అందుకుంటారు?, వాటి ఆధారంగా నెలవారీ నివేదిక ఎలా సిద్ధం చేస్తారు? అని ప్రశ్నించారు. అలాగే ఈ నివేదికలపై వ్యాఖ్యలతో కూడిన ప్రతిస్పందనలు శాఖలకు పంపబడుతున్నాయా? అని కూడా అడిగారు. అందుకు జనరల్ సెక్రటరీ, శాఖల నుండి వచ్చిన నివేదికలపై వ్యాఖ్యలు చేయబడుతున్నాయని తెలిపారు. హుజూర్ మాట్లాడుతూ, సదర్ లజ్నా బాధ్యత ఏమిటంటే అన్ని నివేదికలను చదివి, వాటిపై వ్యాఖ్యానించి, సంబంధిత విభాగాలు మరియు స్థానిక శాఖలకు పంపాలని తెలియజేశారు.

తరువాత హుజూర్ సెక్రటరీ తర్బియత్‌ను లజ్నా సిలబస్ గురించి ప్రశ్నించారు. ప్రతి వారం జుమా ప్రసంగాన్ని క్రమం తప్పకుండా వినే సభ్యులు ఎంతమంది ఉన్నారు? అని తెలుసుకోవడం మొదటి లక్ష్యంగా ఉండాలని హుజూర్ గారు తెలిపారు. అంతేకాకుండా, వివిధ దేశాలలో జరిగే జల్సాలు లేదా ఇజ్తిమాలలో లజ్నాకు తాను ఇచ్చే ప్రసంగాలను ప్రతి సభ్యురాలు వినడం కూడా అవసరమని, దీనిని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఖలీఫతుల్ మసీహ్ ఖుత్బాలు మరియు ప్రసంగాలను వినడం, వాటిని ఆచరించడం మీ ఆధ్యాత్మిక మరియు నైతిక శిక్షణకు ఎంతో అవసరమని చెప్పారు. మీ స్వీయ శిక్షణ సరిగా ఉంటే, మీ పిల్లల పెంపకం కూడా మంచిగా ఉంటుంది అని కూడ తెలిపారు.

అలాగే ప్రతి లజ్నా సభ్యురాలు క్రమం తప్పకుండా నమాజ్‌లు చేయడం మరియు ఖుర్‌ఆన్ పఠనం చేయడం పట్ల శ్రద్ధ చూపాలని హుజూర్ అన్నారు. దీనివల్ల అల్లాహ్‌తో మీ సంబంధం బలపడుతుంది. ఇళ్ళలో ఉన్న తల్లులు తమ భర్తలు మరియు పిల్లలకు సమయానికి నమాజ్ చేయాలని గుర్తు చేయడం కూడా చాలా ముఖ్యం. నిజానికి పిల్లల్లో నమాజ్ అలవాటు పెంపొందించడం మరియు వారిని మస్జిద్‌తో అనుసంధానం చేయడం కూడ మహిళల బాధ్యత అని హుజూర్ తెలిపారు.

హుజూర్-ఏ-అన్వర్ ఇలా అన్నారు: "నా జుమా ప్రసంగాల నుండి మరియు నేను లజ్నాకు చేసే ఉపన్యాసాల నుండి ముఖ్యాంశాలను సిద్ధం చేసి, వాటిని మీ లజ్నాలోని ప్రతి సభ్యురాలికి పంపాలి. వాటిని ఇమెయిల్ ద్వారా పంపవచ్చు, అలాగే మీ నెలవారీ సమావేశాలలో కూడా పంచుకోవచ్చు."

తహ్‌రీక్-ఏ-జదీద్ మరియు వక్ఫ్-ఏ-జదీద్ చందాల సమీక్ష సందర్భంగా, హుజూర్-ఏ-అన్వర్ లజ్నాకు ఒక లక్ష్యాన్ని నిర్ణయించి దాన్ని సాధించాలని సూచించారు. అందుకు "వారు తమ సభ్యులకు మరియు పిల్లలకు ఈ ఆర్థిక త్యాగాల ప్రాముఖ్యతను గుర్తుచేసి, వాటిలో పాల్గొని చందాలు చెల్లించమని ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా హుజూర్‌కు తెలియజేయబడింది. దీనిపై హుజూర్-ఏ-అన్వర్ ఇలా : లజ్నా మొత్తం సంవత్సరానికి ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి సభ్యురాలి నుండి చందాలు సేకరించాలి. ఈ విధంగా వారు తహ్‌రీక్-ఏ-జదీద్ మరియు వక్ఫ్-ఏ-జదీద్ జాతీయ కార్యదర్శులకు దేశవ్యాప్త లక్ష్యాన్ని చేరుకోవడంలో సహాయం చేస్తున్నట్లవుతుంది. ఉపసంస్థలు ఈ రెండు చందాల లక్ష్యాలను సాధించినప్పుడు, అది మొత్తం జమాత్ స్థాయిని ఎంతో మెరుగు పరుస్తుంది. ఈ విధంగా కొన్ని దేశాలు మరియు జమాత్‌లు ప్రముఖ స్థానాలను పొందుతాయి.

హుజూర్-ఏ-అన్వర్ ఇలా తెలిపారు: లజ్నా సభ్యురాల్లు తాము ఏమి ఇస్తున్నారు మరియు ఎందుకు ఇస్తున్నారు? అన్నది తెలుసుకోవాలి. ఈ అవగాహన ఉండటం చాలా అవసరం. అలాగే పిల్లల నుండి చందాలు సేకరించినప్పుడు, వారు ఈ చందాను అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందేందుకు ఇస్తున్నారని వారికి తెలియ జేయాలి.

హుజూర్-ఏ-అన్వర్ సెక్రటరీ మాల్ (ఆర్థిక కార్యదర్శి)ను లజ్నా మొత్తం బడ్జెట్ గురించి అడిగి, చందాలలో బకాయిలు ఉన్న సభ్యురాల్లపై ఒత్తిడి చేయవలసిన అవసరం లేదని సూచించారు. వారు చందాలు చెల్లించలేకపోవడానికి సరైన కారణం ఉండవచ్చు. అయితే జమాత్‌లో ఏదైనా ఇతర సమస్య ఉంటే, దాన్ని పరిష్కరించాలి.

హుజూర్-ఏ-అన్వర్ ఆడిటర్‌ను ఆమె పనుల గురించి అడిగి, లెక్కలు మరియు ఆర్థిక రికార్డులు ఎంతవరకు తనిఖీ చేయబడుతున్నాయో సమీక్షించారు.

హుజూర్-ఏ-అన్వర్ సెక్రటరీ ఖిద్మత్-ఎ-ఖల్క్ (మానవతా సేవలు)ను సంవత్సరమంతా నిర్వహించనున్న కార్యక్రమాల గురించి అడిగి, వృద్ధాశ్రమాలు, పాఠశాలలు మరియు ఆసుపత్రుల సందర్శనలు కూడా కార్యక్రమాల్లో భాగం చేయాలని సూచించారు. అలాగే వివిధ చారిటీల కోసం నిధుల సేకరణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని చెప్పారు.

హుజూర్-ఏ-అన్వర్ ఇలా సూచించారు: మీరు ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించి, చారిటీలకు నిధులు సమకూర్చినప్పుడు, అహ్మదీయ జమాత్ మహిళా సంస్థ ఈ సేవలు అందిస్తున్నదని మరియు ఈ సహాయం చేస్తున్నదని ఇతరులకు స్పష్టంగా తెలియాలి.

హుజూర్-ఏ-అన్వర్ సెక్రటరీ సనఅత్-ఓ-దస్తకారీ (కళలు మరియు హస్తకళలు)ను శాఖ పనుల గురించి అడిగారు. ఇంట్లో ఉన్న వృద్ధ మహిళలను కూడా ఈ పనిలో భాగస్వాములను చేయాలని చెప్పారు. వారు ఇంట్లో వస్తువులు తయారు చేయాలి. ఆ తరువాత వార్షిక ప్రదర్శనలు, "మీనా బజార్"లు నిర్వహించి, ఇజ్తిమా సందర్భాలలో స్టాల్స్ కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

**(11వ పేజీలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz